بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

సంపుటి: **8**
సంచిక : **01-02**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**05-12 జనవరి 2023 క్రీ, శ. 12-19 జమాదిఉస్సాని 1444 హి,ఖ. 05-12 సులహ్ 1402 హి, శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِذَا قُرِیَٔ الۡقُرۡاٰنُ
فَاسۡتَمِعُوۡا لَہٗ
وَاَنۡصِتُوۡا لَعَلَّکُمۡ تُرۡحَمُوۡنَ

**అనువాదం:** పవిత్ర ఖుర్ఆన్ పారాయణము జరుగుచున్నప్పుడు శ్రద్ధగా వినుడు, మౌనము వహించుడు. ఫలితముగా మీరు అనుగ్రహించ బడుదురు.

**(ఆరాఫ్: 205).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

“పురుషుడై ఉండి స్త్రీలతో జగడమాడినట్లు తెలిసినచో మాకు చాలా సిగ్గుగా అనిపిస్తుంది. దేవుడు మనలను పురుషులుగా పుట్టించాడు. నిజానికి దీనిని మనం దేవుని అత్యంత అనుగ్రహంగా భావించాలి. అందుకు కృతజ్ఞతగా మనం స్త్రీలతో మృదువుగా, మధురముగా మాట్లాడవలెను. ”

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

### ఉత్తమ వ్యవహారశైలి:-

మహిళల పట్ల ఉత్తమముగా వ్యవహరించు విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

“ మహిళల అసభ్యకర చేష్టలను మినహాయించి వారి ఇతర తుంటరి మరియు దురుసు ప్రవర్తనలన్నింటిని భరించుటకు ప్రయత్నించవలెను. ”

మరల ఇలా తెలిపారు:

“పురుషుడై ఉండి స్త్రీలతో జగడమాడినట్లు తెలిసినచో మాకు చాలా సిగ్గుగా అనిపిస్తుంది. దేవుడు మనలను పురుషులుగా పుట్టించాడు. నిజానికి దీనిని మనం దేవుని అత్యంత అనుగ్రహంగా భావించాలి. అందుకు కృతజ్ఞతగా మనం స్త్రీలతో మృదువుగా, మధురముగా మాట్లాడవలెను. ”

ఒకసారి ఒక మిత్రుని దురుసుతనం మరియు దూషణలను గూర్చిన చర్చ జరిగింది. అతడు తన భార్యతో కఠినముగా వ్యవహరిస్తున్నాడని ఫిర్యాదు అందినది. విషయం తెలుసుకున్న తరువాత హుజూర్ (అ) చాలా ఆగ్రహానికి గురై “మన జమాఅత్ వ్యక్తులు ఇలా చేయకుండ ఉండవలసింది” అని అన్నారు.

ఆ తరువాత హుజూర్ (అ) చాలా సమయం వరకు మహిళలతో ఉత్తమంగా వ్యవహరించు విధానంను గూర్చి ఉపదేశించారు ఆ క్రమంలోనే చివరలో ఇలా అన్నారు.

“నా వ్యవహారశైలి ఎలా ఉంటుందనగా, ఒకసారి నేను నా భార్యను గట్టిగా పిలిచాను. ఆ పిలుపులో ఎక్కడో కొంత ఆవేశ భావాలున్నట్లుగా అనిపించింది. నిజానికి నా నోటి నుండి మనస్సును బాధించు పదాలుగాని, మందలించినట్టి పదాలు గాని వెలువడనేలేదు. అయినా కూడ నేను నా భార్య పట్ల వ్యవహరించిన విధానం ఎక్కడ దేవునిఆగ్రహానికి గురిచేస్తుందో అని నేను చాలా సమయం వరకు అస్తఘ్‌ఫార్‌లు చదువుతూనే ఉండిపోయాను. ఎంతో భయభక్తులతో నఫిల్ నమాజ్‌లను చదివాను. కొద్దిగా దానధర్మాలు కూడ చేశాను. ” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 418, ప్రచురణ ఖాదియాన్ 2018)

**ఏ విధముగానైతే పక్షుల కాళ్ళకు పొడువాటి త్రాడును కట్టి వదిలి వేయడం జరుగుతుందో, అప్పుడు అది ఆ త్రాడు ఉన్నంత వరకు మాత్రమే ఎగురగలదు. అదే విధముగా మానవుని కర్మల పరిస్థితి కూడ అలాగే ఉంటుంది.**

وَکُلَّ اِنۡسَانٍ اَلۡزَمۡنٰہُ طٰٓئِرَہٗ فِیۡ عُنُقِہٖ ؕ وَنُخۡرِجُ لَہٗ یَوۡمَ الۡقِیٰمَۃِ کِتٰبًا یَّلۡقٰىہُ مَنۡشُوۡرًا ﴿۱۴﴾

(అనువాదం: ప్రతి మానవుని కర్మల పట్టికను అతని మెడలో మేము వేసి ఉన్నాము. మేము పునరుత్థారన దినమున అతని కొరకు దానిని ఒక గ్రంథ రూపంలో తీయుదుము. దానిని అతడు స్పష్టముగా ఉన్నట్లుగా చూడును. )అను బనీ ఇస్రాయీల్ అధ్యాయానికి చెందిన 14వ సూక్తిని విశ్లేషించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా పేర్కొన్నారు:

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మేము మానవుని కర్మలను అతని మెడకే కట్టివేయుదుము లేదా వారి మెడలకే అతికించెదము. ప్రళయ దినమున వాటిని అతని ముందు ఒక పుస్తక రూపంలో బయటికి తీయుదుము. అప్పుడు వారు దానిని ఒక తెరుచున్న పుస్తకంగా పొందెదరు. అనగా అందుకు అనుగుణముగా వారితో వ్యవహ రించబడును. ఎందుకనగా ఖాతల రిజిష్టర్ లేదా లెక్కలు వ్రాయడానికి దానిని తెరువడం జరుగుతుంది. లేదా లెక్కలు చేయడానికి దానిని తెరువడం జరుగుతుంది.

ఈ సూక్తిలో మరొక విషయాన్ని కూడ తెల్పడం జరిగింది. అదేమనగా ప్రతి మానవుడు తెలుసుకోవలసిన విషయమేమనగా అతని ఏ పని కూడ వృధా చేయబడదు. ఎందుకనగా మేము అతనితో పాటుగా అతని కర్మలను అతని మెడలోనే అంటిస్తాము. మెడకు అంటిస్తాము అనే పదాలు ఇక్కడ ఉపయోగించుటకు గల కారణమేమనగా వారితోపాటు వారి కర్మలు కూడ శాశ్వతముగానే ఉంటాయి. మానవుడు ఉన్నంత కాలం అతని కర్మల ప్రభావం కూడ అతనిపై ఉంటుంది.

కర్మల కోసం తాయిర అనే పదాన్ని ఉపయోగించడం జరిగింది. దీని ద్వారా ఏ విధముగానైతే పక్షులు ఎగురుతాయో, అవి కనిపించకుండా పోతాయో అదే విధముగా మానవుడు కూడ తన కర్మలను మరిచి పోతుంటాడు అని తెల్పడానికి సూచకం. ఇతర మానవులు కూడ మర్చిపోతుంటారు. కాని ఈ ఎగిరిపోవడం అనేది ఒక త్రాడుతో మానవుని మెడకు కట్టివేసినట్లుగా ఉండును. అందుకే అవి ఎగిరిపోయినా కూడ, కనిపించకుండా పోయినా కూడ వాటి ప్రభావం మానవునుండి దూరం కాజాలదు. ఏదో ఒకరోజు ఆయా కర్మల ఫలములను తప్పకుండా బహిర్గతం అవుతాయి.

ఇక్కడ తెల్పిన మరొక విషయమేమనగా, ఏ విధముగానైతే పక్షుల కాళ్ళకు పొడువాటి త్రాడును కట్టి వదిలి వేయడం జరుగుతుందో, అప్పుడు అది ఆ త్రాడు ఉన్నంత వరకు మాత్రమే ఎగురగలదు. అదే విధముగా మానవుని కర్మల పరిస్థితి కూడ అలాగే ఉంటుంది. కొన్ని సార్లు అవి సాధారణమైనవిగానే కనిపిస్తుంటాయి. కాని వాటి ప్రభావం చాలా దూరం వరకు కనిపిస్తుంటుంది. (తదుపరి సంచికలో చదువుము)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2320) హజ్రత్ అనస్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఏ ముసల్మానుడైనా మొక్కలు నాటినా లేక వ్యవసాయం చేసిన ఒకవేళ ఆ పంటలను లేదా ఫలములను పక్షులు గాని, మనుషులు గాని, ఎలుకలు గాని తిన్నచో అది (వృక్షము లేదా పంటలు) అతని కొరకు పుణ్యఫలమును చేకూర్చునదిగా నిలుస్తుంది.

(2322)హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎవరైతే కుక్కను పెంచుకుంటారో ప్రతి రోజు ఒక దోసకాయంత వారి పుణ్య ఫలమును తగ్గించబడును. కాని పంటలు లేదా జంతువుల కాపలా కోసం పెంచుకున్నచో ఏమికాదు.

(2323) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎవరైతే పంటలకు ప్రయోజనాన్ని కల్గించని మరియు మేకలకు కాపలా ఉండని కుక్కను పెంచుకుంటారో వారి పుణ్య ఫలముల నుండి ప్రతిరోజు ఒక దోసకాయంత పుణ్యము తగ్గించ బడుతుంది. **(బుఖారి కితాబుల్ హరసు వల్ ముజారిఅతు సంపుటి 3, ప్రచురణ 2008).**

ఈ సంచికలో ...........


1) 11 నవంబర్ 2022 నాటి జుమా ప్రసంగం .......... 2 వ పేజిలో.

2) 18 నవంబర్ 2022 నాటి జుమా ప్రసంగం ...........9 పేజిలో .

3) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర (మానవ విలువల కోణంలో) ...........8 పేజిలో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హ(జత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ప్రస్తావన కొనసాగుచున్నది. వారి జీవిత చరిత్రను గూర్చిన కొన్ని అంశాలను తెల్పడం జరిగింది. ఈ క్రమంలోనే మరికొన్ని కథనాలలో వారి వ్యక్తిత్వాన్ని, వంశపార పర్యతను గుర్తించు విద్యలో ఆరితేరినవారని, కవిత్వం పట్ల ఆసక్తి గలవారని పేర్కొనడం జరిగింది.

హ(జత్ అబూబకర్ రజి అరబ్‌ల వంశపారపార్యంను గూర్చిన విద్యనే గాకా, అరబ్‌ల ప్రత్యేక దినములను అనగా అరబ్‌లు పరస్పరం చేసుకున్న యుద్ధాలను గూర్చిన చారిత్రాత్మకమైన విషయాల పట్ల కూడ ఎక్కువ పరిజ్ఞానాన్ని కల్గియుండేవారు.

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. మొత్తానికి అసలు ఉద్దేశమేమనగా, హ(జత్ అబూబకర్ రజికు ఖుర్‌ఆన్ యొక్క పరిజ్ఞానం ఇతరుల కంటే ఎక్కువగా ఉన్నది. అందుకే హ(జత్ అబూబక్ రజి ఈ విషయాన్ని గ్రహించగలిగారు.

---

అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇస్లాం ప్రారంభంలోనే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు. దీని ద్వారా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా మోసపోవచ్చును గాని ఎవరిని మోసగించేవారు కాదని, మనస్ఫూర్తిగా వారు తమను తాము అల్లాహ్ ప్రవక్తననే నమ్మకాన్ని కల్గియుండేవారని ఎంతో స్పష్టముగా తెలుస్తుంది. సర్ విలియం మొయూర్ కూడ స్ఫిరింగర్ యొక్క ఈ అభిప్రాయాన్ని ఏకీభవించాడు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ(జత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 11 నవంబర్ 2022, (11 నభువ్వత్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హ(జత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ప్రస్తావన కొనసాగుచున్నది. వారి జీవిత చరిత్రను గూర్చిన కొన్ని అంశాలను తెల్పడం జరిగింది. ఈ క్రమంలోనే మరికొన్ని కథనాలలో వారి వ్యక్తిత్వాన్ని, వంశపార పర్యతను గుర్తించు విద్యలో ఆరితేరినవారని, కవిత్వం పట్ల ఆసక్తి గలవారని పేర్కొనడం జరిగింది. హ(జత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇతరుల కంటే ఎక్కువగా అరబ్ ప్రజల వంశపారపర్యంను గూర్చి తెలిసినవారని కూడ లిఖించబడింది.

జుబైర్ బిన్ ముత్అమ్ ఈ విద్యలో అనగా వంశపారపర్యంను గుర్తుంచుటలో మహత్యమును సాధించినప్పటికి వారే స్వయముగా " నేను ఈ వంశపారపర్య విద్యను హ(జత్ అబూబకర్ రజి నుండి నేర్చుకున్నాను " అని తెలిపారు. ప్రత్యేకించి ఖురైష్‌ల వంశపార పర్యంను (నేర్చుకున్నారు). ఎందుకనగా హ(జత్ అబూబకర్ రజి ఖురైష్‌లకు చెందినవారు. కావున ఖురైష్‌ల వంశాలు, తెగలను, వారిలోని మంచి గుణాలను, చెడు అలవాట్లను గూర్చి వారికి బాగా తెలుసు. పైగా వారు రజి ఖురైష్‌ల చెడులను గూర్చి ఎన్నడు ప్రస్తావించేవారు కాదు. అందువలనే వారు రజి హ(జత్ అఖీల్ బిన్ అబూ తాలిబ్ రజి కంటే వారిలో ఎక్కువ ఆధరణను పొందారు. అనగా ఖురైష్‌లలో ఎక్కువ ఆధారణను పొందారు. హ(జత్ అబూబకర్ రజి తరువాత హ(జత్ అఖీల్ రజి గారికే ఖురైష్‌ల జాతులు, తెగలను గూర్చి, వారి పూర్వికులను గూర్చి, వారి మంచి చెడులను గూర్చి ఎక్కువ తెలుసు. కాని హ(జత్ అఖీల్ రజిను ఖురైష్‌లు ఇష్టపడేవారు కాదు. ఎందుకనగా వీరు ఖురైష్‌ల చెడులను గూర్చికూడ ప్రస్తావించుతారు. హ(జత్ అఖీల్ రజి అరబ్‌ల వంశపారపర్యంను గూర్చి, అరబ్‌ల పరిస్థితులనుగూర్చి, వ్యవహారములను గూర్చి తెలుసుకోవడానికి మస్జిదే నబ్వీలో హ(జత్ అబూబకర్ రజి వద్ద కూర్చునేవారు.

మక్కా వారి దృష్టిలో హ(జత్ అబూబకర్ రజి వారి సుప్రసిద్ధులైన వారిలో ఒకరిగా కీర్తించబడేవారు. అందుకే మక్కా వారికి ఏ సమస్య వచ్చిన వారు హ(జత్ అబూబకర్ రజి నుండి సహాయంను పొందుటకు ముందుకు వచ్చేవారు. సీరతుల్ హల్బియ, సంపుటి 1, పుట 390, భాగం 1, అన్నాసు ఈ మానన్ బిహి సల్లల్లాహు అలైహి వసల్లం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

మరల ఇలా గలదు. హ(జత్ అబూబకర్ రజికు అరబ్‌ల వంశాలను గూర్చి, ప్రత్యేకించి ఖురైష్‌ల తెగలను గూర్చి ఇతరుల కంటే ఎక్కువ పరిజ్ఞానం గలదు. అందుకే ఖురైష్‌ల కవులు ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తక్కువ పరుస్తూ కవిత్వంను పాడినప్పుడు వారికి కవిత్వం ద్వారనే సమాధానం ఇవ్వడం కోసం హ(జత్ హస్సాన్ బిన్ సాబిత్ రజికు బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ క్రమంలోనే హ(జత్ హస్సాన్ రజి ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నప్పుడు హుజూర్ (స) హస్సాన్ రజిను " నేను కూడ ఖురైష్‌ల తెగకు చెందినవాడిని, కావున నీవు ఖురైష్‌లను తక్కువ చేస్తూ ఎలా కవిత్వాన్ని పాడెదవు?" అని అడుగగా, అందుకు హ(జత్ హస్సాన్ రజి " ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం. పిండిలో నుండి వెంట్రుకను తీసినట్లుగా లేదా నెయ్యిలో నుండి వెంట్రుకను తీసినట్లుగా వారి నుండి మిమ్ములను వేరి చేసి నేను వారిపై కవిత్వాన్ని పాడుతాను" అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హుజూర్ (స) " నీవు హ(జత్ అబూబకర్ రజి వద్దకు వెళ్ళుము. వారిని ఖురైష్‌ల ప్రతిష్టలను గూర్చి అడిగి తెలుసుకొనుము " అని హస్సాన్ రజితో అన్నారు. హ(జత్ హస్సాన్ రజి ఇలా తెలిపారు. నేను కవిత్వాన్ని వ్రాయడానికి ముందు హ(జత్ అబూబకర్ రజి వద్ధకు వెళ్ళేవాడిని. వారు నాకు ఖురైష్‌ల స్త్రీ, పురుషులను గూర్చి తెలిపేవారు. అలా హ(జత్ హస్సాన్ రజి గారి కవిత్వాలు ఎప్పుడు మక్కాకు చేరినా మక్కావారు ఈ కవిత్వాల వెనుక అబూబకర్ మార్గదర్శకాలు, ప్రమేయాలు ఉన్నాయని తెలిపేవారు.

(సీరత్ సయ్యదినా సిద్దీఖే అక్బర్, ఉస్తాద్ ఉమర్ అబూన్నసర్, ఉర్దూ అనువాదం, పుట 817-818)

హ(జత్ అబూబకర్ రజి అరబ్‌ల వంశపారపార్యంను గూర్చిన విద్యనే గాకా, అరబ్‌ల ప్రత్యేక దినములను అనగా అరబ్‌లు పరస్పరం చేసుకున్న యుద్ధాలను గూర్చిన చారిత్రాత్మకమైన విషయాల పట్ల కూడ ఎక్కువ పరిజ్ఞానాన్ని కల్గియుండేవారు.

అదే విధముగా చూసినచో హ(జత్ అబూబకర్ రజి కవి కాకున్న కూడ కవిత్వం పట్ల వారికి చాలా ఎక్కువ ఆసక్తి చూపేవారని గలదు. హ(జత్ అబూబకర్ సిద్దీఖ్ రజి జీవిత చరిత్రను లిఖించిన కొందరు రచయితలు వారు రజి కవిత్వాలను పాడేవారా? లేదా? అనే అంశాన్ని కూడ చర్చించారు. కొందరు రచయితలు వారు కవిత్వాలను పాడలేదు అని పేర్కొనగా మరికొందరు మాత్రం హ(జత్ అబూబకర్ సిద్దీఖ్ రజి కవిత్వాలను పాడినారు అని పేర్కొన్నారు. అంతేగాకా ఒక రచయిత హ(జత్ అబూబకర్ రజి పలికిన కవిత్వాలు 25 పంక్తులు ఒక పుస్తక రూపంలో నేటికి టర్కీ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మరి కొంత మంది రచయితలు కూడ అవి హ(జత్ అబూబకర్ రజి గారి కవితలే అని వాటిని బలపరుస్తున్నారు. ఇలా బలపరిచే వారిలో ఒకరు ఏకముగా ఇవి హ(జత్ అబూబకర్ రజి కవిత్వాలే అని నాకు నాకు దైవవాణి అందినది అని కూడ వ్రాసారు. ఈ క్రమంలోనే తబ్ఖాతే ఇబ్నే అసద్ మరియు సీరత్ ఇబ్నే హష్షామ్‌లు హ(జత్ అబూబకర్ రజి కొన్ని కవిత్వాలు పలికారని పేర్కొన్నారు.

ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత హుజూర్ (స) మరణంను గూర్చి హ(జత్ అబూబకర్ రజి ఈ కవితలను పలికినట్లుగా వ్రాసారు. అనగా వాటి అనువాదం ఈ విధముగా గలదు. ఓ కన్ను! ఇరులోకాల

నాయకుడైన సల్లల్లాహు అలైహి వసల్లంపై ఏడుస్తున్న నీపై ప్రమాణం! నీవు ఏడుస్తూనే ఉండుము. నీ కన్నీరు ఎప్పుడు ఆగకూడదు. ఓ కన్ను! ఖిన్‌దిఫ్ అనగా ఖురైష్‌ల రాజకుమారుడిపై కన్నీరు కార్చుము. ఆ కుమారుడిని సాయంత్రం వేళ లెహ్దు ప్రాంతంలో దాచి పెట్టడం జరిగింది. చక్రవర్తులకే చక్రవర్తి, దాసులకు దైవజనులు, ప్రార్థనలు చేయువారి దేవుని ప్రియమైన సల్లల్లాహు అలైహి వసల్లంకు దరూద్‌లను పంపుము. ప్రియనేస్తం వీడిపోయిన తరువాత జీవితానికి అర్థం ఉండునా?. పది లోకాలకు అందాన్ని అనుగ్రహించే మహోన్నతుని వీడుకోలు తరువాత జీవితం సుఖమయముగా ఉండునా?. ఏ విధముగానైతే మేము జీవితంలో కలిసి మెలసి ఉన్నాయో, మరణం కూడ మాకు ఒకే సారి వచ్చినచో ఎంత బాగుండునో. (సీరత్ సయ్యదినా సిద్ధీఖే అక్బర్, రచన ఉస్తాద్ ఉమర్ అబూన్నసర్ అనువాదం ఉర్దూ పుట 818-822) ఇవి ఆ పంక్తుల అనువాదం.

వారి దివ్యదృష్టిను గూర్చి ఇలా గలదు. వారు చాలా ముందు చూపు గలవారు. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఒక దాసునికి ప్రపంచంలో ఉన్నదానికి లేదా అల్లాహ్ వద్ద ఉన్నవాటిని ఎంచుకోను అవకాశంను ఇచ్చాడు. అందుకు అతడు అల్లాహ్ వద్ద ఉన్నదానిని ఎంచుకున్నాడు. ఇది వినగానే హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఏడ్చారు. అందుకు నేను ఈ మహాత్ముడిని ఏ విషయం ఏడిపిస్తుంది? అని మనస్సులో భావించాను. ఒకవేళ అల్లాహ్ తాలా తన దాసునికి ప్రపంచాన్ని లేదా అల్లాహ్ తాలా వద్ద ఉన్నదాని ఎంచుకొనుటకు అవకాశం ఇచ్చినందుకు అతడు అల్లాహ్ తాలా వద్ద ఉన్నదానినే ఎంచుకున్నాడు. ఆ ఎంచుకున్న దాసుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే. హజ్రత్ అబూబకర్ రజికు మా అందరి కంటే ఎక్కువ పరిజ్ఞానం గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అబూబకర్ ఏడ్వకుము. తదుపరి మరొక కథనములో ఈ విధముగా గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అలన్నారు. అబూబకర్ ! ఏడ్వకుము.

నిశ్చయముగా ప్రజలందరిలో అందరి కంటే ఎక్కువ నాకు సాన్నిహిత్యంగా ఉన్నది, మరియు తమ సంపద ద్వారా సత్కార్యములను చేసిన వారు అబూబకర్ ఒక్కరే. ఒకవేళ నేను నా సమాజంలో ఎవరైన నా ప్రాణ స్నేహితుడిగా చేసుకోదలచినచో నేను అబూబకర్ ను ప్రాణ స్నేహితుడిగా చేసుకునేవాడిని. కాని ఇస్లాం యొక్క సోదరత్వము మరియు ప్రేమ కొనసాగును. మస్జిద్‌లో ఏ తలుపులు ఉండకూడదు. వాటిని మూసివేయండి. కాని అబూబకర్ తలుపులు మూయకుము.

(సహి బుఖారి, కితాబుల్ స్వలాత్, బాబుల్ ఖౌఖతు వల్ మమర ఫిల్ మస్జిద్, కథనం సంఖ్య 466)

దివ్యదృష్టిని గూర్చి మరికొన్ని కథనాలలో మరల ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఈ తలుపులను గూర్చి గతంలోనే కూడ ప్రస్తావించాను. వాటిలోని ఒక కథనానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ విశ్లేషణ చేశారు. ఆ విశ్లేషణను తరువాత ప్రస్తావించుతాను. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ సంఘటనను గూర్చి ఈ విధముగా ప్రస్తావించారు. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితపు చివరి క్షణాలలో ఒకరోజు హుజూర్ (స) ప్రసంగించుటకు నిలబడ్డారు. అనుచరులను ఉద్దేశించి ప్రసంగించారు. ఓ ప్రజలారా! అల్లాహ్ తాలా యొక్క ఒక దాసుడు ఉన్నాడు. అతని ఉద్దేశించి అల్లాహ్ ఇలా అన్నాడు. ఓ నా దాసుడా! నేను నీకు అనుమతినిస్తున్నాను. నీకు ఇష్టమున్నచో ప్రపంచంలోనే ఉండుము లేదా నా వద్దకు రమ్ము. అందుకు ఆ దాసుడు దేవుని సాన్నిహిత్యాన్ని కోరుకున్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయాన్ని తెల్పుచున్నప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఏడ్వసాగారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు." ఇక్కడ హజ్రత్ ఉమర్ రజిను ఆధారంగా కథనమును పేర్కొనడం జరిగింది. "హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. వారి ఏడుపును చూసి నాకు చాలా కోపం వచ్చింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరో అల్లాహ్ దాసుని గూర్చి తెల్పుచున్నారు. అల్లాహ్ తాలా ఆ దాసునికి అవకాశంను కల్పించాడు. ఇష్టమున్నచో ప్రపంచంలో ఉండవచ్చును. ఇష్టమున్నచో అల్లాహ్ సన్నిధికి చేరుకోవచ్చును. అందుకు ఆ దాసుడు దేవున్ని సాన్నిహిత్యాన్ని కోరుకున్నాడు. ఇందులో ఏ విషయం ఈ ముసలివాడిని ఏడిపిస్తుంది? అని ఆలోచించాను. కాని హజ్రత్ అబూబకర్ రజి ఎక్కి ఎక్కి పడి ఏడుస్తున్నాడు. కాని ఏడుపును ఆపడం లేదు. " చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. " అబూబకర్ పట్ల నాకు ఎంత ప్రేమ ఉన్నదనగా ఒకవేళ అల్లాహ్ కాకుండా మరెవరినైన ప్రాణ స్నేహితునిగా చేసుకొనుటకు అనుమతి ఉన్నచో నేను అబూబకర్ ను చేసుకునేవాడిని. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఆ తరువాత కొన్ని రోజులకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు అప్పుడు మాకు అబూబకర్ ఏడ్చినది ఇందుకేనా అని అనిపించింది. ఆ సమయంలో వచ్చిన కోపం మా అవివేకానికి చిహ్నం అని అర్థమైనది. "

(ఉస్వాయే హసనా అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 102)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఇలా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజికు ఖుర్‌ఆన్ యొక్క పరిజ్ఞానాన్ని అందించడం జరిగింది. అందువలన రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అల్ యౌమ అక్‌మల్‌తు లకుం దీనకుం వ అత్‌మమ్‌తు అలైకుం నిఅమతి (మాయిదా:4) అనే సూక్తిని పఠించగానే హజ్రత్ అబూబకర్ రజి ఏడ్చారు. ఈ ముసలివాడు ఎందుకు ఏడుస్తున్నాడు? అని ఎవరో ఒకరు అడిగారు. అందుకు వారు రజి అనగా హజ్రత్ అబూబకర్ రజి నాకు ఈ సూక్తిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణపు వాసన వస్తుంది అని అన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. దైవ ప్రవక్తలు అలైహిస్సలాములు పాలకులను పోలిఉంటారు. పర్యవేక్షణాధికారులు ఉన్నట్లుగా, వారు తమ పనిని ముగించుకోగానే అక్కడి నుండి వెళ్ళిపోతారు. ఆ విధముగానే ప్రవక్తలు అలైహిముస్సలాములు కూడ ఏ కార్యసిద్ధి కొరకు ఈ ప్రపంచానికి వస్తుంటారో ఆ పనిని పూర్తి చేసుకోగానే వారు ఈ ప్రపంచం నుండి వెనుదిరిగి వెళ్ళిపోతారు. అందుకే అల్‌యౌమ అక్‌మల్‌తు లకుం దీనకుం అనే పిలుపు వినబడగానే హజ్రత్ అబూబకర్ రజి ఇది చివరి పిలుపు అని అర్థం చేసుకున్నారు. దీని ద్వారా ఎంతో స్పష్టముగా తెలియునదేమనగా హజ్రత్ అబూబకర్ రజికు దివ్యజ్ఞానం చాలా ఎక్కువగా ఉన్నది. అహదీస్‌లలో పేర్కొనబడిన అంశం అనగా మస్జిద్‌లోని అన్ని కిటికీలను మూసివేయండి లోని కిటికీ యొక్క అర్థాన్ని గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. కిటికీలను మూసి వేయండి అని చెప్పడంలోని ఆంతర్యమేమనగా, హదీస్‌లో తెల్పినట్లుగా అందరి కిటికీలను మూసివేయండి. కాని అబూబకర్ రజి కిటికీ మస్జిద్ వైపు తెరిచి ఉంటుంది దీని లోని ఆంతర్యము కూడ ఇదే. అనగా నిజానికి మస్జిద్ దేవుని గోప్యతలను బహిర్గతం చేయునట్టి చోటు కావున హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి వైపు ఉన్నటువంటి కిటికీని మూసివేయబడదు అని అర్థం.

అల్లాహ్ తాలా యొక్క గోప్యతలు, రహస్యాలు, విషయాలలోని లోతు, అల్లాహ్ తాలా వాక్యాలలోని వివేకం హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హుపై ఎల్లప్పుడు తెరుచుకొనియే ఉంటుంది. తరువాత కూడ తెరుస్తూనే ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. దైవ ప్రవక్తలు సంకేతాలతో, సంజ్ఞలతో విషయాలను తెల్పుతుంటారు. కావున ఎవరైతే మాడిపోయినా ముల్లాల వలే కేవలం ప్రతిదీ బహిరంగముగా ఉంటుందని వాదిస్తారో వారు తప్పుపై ఉన్నారు. ఉదా॥ హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం తన కుమారుడితో ఈ ఇంటి గుమ్మాన్ని మార్చుము అని లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బంగారపు కడియాలు చూపించడం వంటివి వాటి బహిర్గత భావాలతో ముడిపడి ఉండవు. అవి కేవలం సంకేతాలు, సూచకాలు మాత్రమే. వాటిలో మరొక వాస్తవికత ఉంటుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. మొత్తానికి అసలు ఉద్దేశమేమనగా, హజ్రత్ అబూబకర్ రజికు ఖుర్‌ఆన్ యొక్క పరిజ్ఞానం ఇతరుల కంటే ఎక్కువగా ఉన్నది. అందుకే హజ్రత్ అబూబక్ రజి ఈ విషయాన్ని గ్రహించగలిగారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. నా అభిమతం ఏమిటనగా, ఒకవేళ ఇవి బాహ్య అర్థాలనే కల్గియున్నప్పటికి నిష్టాపరత మరియు ధార్మికత దృష్ట్యా కూడ అబూబకర్ రజి చెప్పినదే విని ఉండవలసింది. అనగా ప్రజలు వారి రజి మాటలనే విశ్వసించాలి. కాని ఇక్కడ ఏ ఒక్క పదం కూడ హజ్రత్ అబూబకర్ రజి భావాలను వ్యతిరేకించు పదాలు మనకు ఖుర్‌ఆన్ మజీద్‌లో ఎక్కడ కనిపించడం లేదు. హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. అబూబకర్ రజి తెలివిగలవాడా? కాదా? అని మౌల్వీలను అడిగి చూడండి. సిద్ధీఖ్ అనే బిరుదుతో అబూబకర్ రజి పిలువబడలేదా?. అందరి కంటే ముందుగా రసూలుల్లాహ్ గారి ఖలీఫాగా ఎన్నుకోబడలేదా?. భయంకరమైన ధర్మభ్రష్టతలను అడ్డుకొని వారు ఇస్లాంకు గొప్ప గొప్ప సేవలను అందించలేదా?. మరల ఇలా తెలిపారు. మంచిది. మిగిలిన విషయాలను వదిలి వేయుము. హజ్రత్ అబూబకర్ రజికు మెంబర్‌పైకి ఎక్కవలసిన అవసరం ఎందుకు వచ్చిందో తెల్పండి?. మరల ధర్మబద్ధతతో చెప్పడి. వారు మా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహి ర్రుసులు (ఆలే ఇమ్రాన్: 145)ను విశ్లేషించి నచ్చజెప్పినప్పుడు సంపూర్ణముగా చెప్పాలిగాని ఒక పిల్లవాడు

లేచి ఈసా చనిపోయాడని భావించువారు అవిశ్వాసులు అని వాదించేవారికి అవకాశం కల్పించినట్లు సగమే చెప్పారా?. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 441-442) అనగా పూర్తి సూక్తిని చదివడం వెనుక ఉన్న అర్థం ఒక స్పష్టమైన బలమైనా ఆధారాన్ని చూపడం కోసమేగాని ఆరోపణలకు అవకాశాన్ని వదలడం కాదు.

మరొక సందర్భములో ఈ అంశంను గూర్చియే వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "అల్ యౌమ అక్‌మల్‌తు లకుం దీనకుం అనే సూక్తి రెండు కోణాలను కల్గియున్నది. ఒకటి మిమ్ములను పరిశుద్ధులను చేసింది. రెండవది గ్రంథాన్ని పరిపూర్ణం చేసింది. ...... మరల ఇలా తెలిపారు. ఈ సూక్తి అవతరించినప్పుడు అబూబకర్ రజి ఏడ్చారు. ఎవరో ఒకరు ఓ ముసలివాడా! ఎందుకు ఏడుస్తున్నావు? అని అడిగాడు. అందుకు వారు రజి ఈ సూక్తి ద్వారా ఆং హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణపు వాసన వస్తుంది అని సమాధానం ఇచ్చారు. ఎందుకనగా ఇదొక ధర్మనియమం. పని పూర్తి కాగానే వారి పని పూర్తి కావడమే వారి మరణానికి చిహ్నంగా నిలుస్తుంది. ప్రపంచంలో కూడ శాంతి భద్రతల కోసం కట్టుదిట్టు చేయబడుతాయి. పరిస్థితులు చక్కబడగానే అక్కడి నుండి సైన్యాన్ని వెనుకకు తీసుకరావడం జరుగుతుంది. హజ్రత్ అబూబకర్ రజి భావాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వినగానే హుజూర్ (స) అందరి కంటే ఎక్కువ తెలివిగలవారు అబూబకర్ రజి అని అన్నారు. ఆపై మరల ఇలా అన్నారు. ఒకవేళ ప్రపంచంలో ఎవరినైన ప్రాణ స్నేహితునిగా చేసుకోదలచినచో నేను అబూబకర్‌ను చేసుకుంటాను. మరల ఇలా అన్నారు. అబూబకర్ కిటికి ఒక్కటే మస్జిద్‌లో తెరిచి ఉంచుము. మిగిలిన వారి కిటికీలను మూసివేయుము. ఈ రెండికి సంబంధం ఏమిటి? అని ఎవరైన అడుగండి." దీని అర్థమేమనగా ప్రాణ స్నేహితున్ని చేసుకునేవాడిని, మరల కిటికీ తెరిచి ఉంచుము. వారు (అ) సంబంధాన్ని తెల్పుచున్నారు. " గుర్తుంచుకోవలసిన విషయమేమనగా మస్జిద్ అల్లాహ్ గృహము. అన్ని రకాల వాస్తవాలు, విజ్ఞానాలకు ఖజాన వంటింది. మరల ఇలా తెలిపారు. అందుకే అబూబకర్ రజి యొక్క అంతర్గత కిటికీని ఇది సూచిస్తుంది. కావున ఈ కిటికీని కూడ తెరిచి ఉంచండి. అంతమాత్రమున ఇతర అనుచరులు ఈ ఆధ్యాత్మిక పరిజ్ఞానాన్ని కోల్పోయారని కాదు. " వారిలో కూడ చాలా గొప్ప గొప్ప దివ్యజ్ఞానులు ఉన్నారు. కాని అందరి కంటే ఎక్కువ దివ్యజ్ఞానము అబూబకర్ రజి గారికే ఉన్నది. " నిజానికి అబూబకర్‌కు ఉన్న ప్రాధాన్యత వారి వ్యక్తిగతమే అయినప్పటికి వారు ఆరంభములో కూడ తమ ఆదర్శమును ప్రదర్శించారు, అంతములో కూడ ఆదర్శమును చూపారు. ఒక విధముగా చూసినచో అబూబకర్ రజి స్వభావంను మజ్‌మూఅతుల్ ఫిరాసతైన్ అని చెప్పవచ్చును. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 399-400, ఎడిషన్ 1984)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " (హజ్రత్ అబూబకర్ ) సిద్దీఖ్ రజి అనుభవజ్ఞులు, దివ్యజ్ఞానులు. వారు రజి చాలా సమస్యాత్మక అంశాలను, కష్టాలను చూశారు. ఎన్నో యుద్ధాలలో పాల్గొన్నారు. యుద్ధ విధానాలను గమనించారు. వారు రజి ఎన్నో ఏడారులను సశ్యశ్యామలం చేశారు. ఎన్నో వినాశకార సందర్భాలలోకి వారు ఎంతో ధైర్యముగా దూసుకెళ్ళారు. ఎన్నో వంకర టింకర దారులను వారు చక్కగా చేశారు. ఎన్నో యుద్ధాలలో వారే రజి ముందడుగు వేశారు. ఎన్నో విపత్తులను వారు అణిచివేశారు. ఎన్నో ఒంటెలను, గుర్రాలను వారు ప్రయాణాల ద్వారా బక్కపడునట్లు చేశారు. " అనగా చాలా ప్రయాణాలు చేశారు. అందువలన ఒంటెలు, గుర్రాలు అలసిపోయేవి. " ఎన్నో మజిలలను వారు అధిగమించారు. అప్పుడు వారు అనుభవజ్ఞులు, దివ్యజ్ఞానులైనారు. వారు రజి కష్టాలలో సహనంను ప్రదర్శించేవారు, నిద్రహారాలను వీడి ప్రయత్నాలు ముమ్మరం చేసేవారు. అందుకే అల్లాహ్ తాలా వారి రజి తమ సూక్తుల నిదర్శనానికి వారిని సల్లల్లాహు అలైహి వసల్లం కోసం మిత్రుడిగా ఎంచుకున్నాడు. వారిలో ఉన్నటు వంటి స్వచ్ఛత, స్థిరతల కారణంగా వారిని ప్రశంసించాడు.

వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియనేస్తాలలో అందరి కంటే ఉన్నతులు అనడానికి ఇదొక సంకేతం. వారు రజి స్వేచ్ఛగుణంతో జన్మించారు. విధేయత వారి స్వభావంలోనే ఉన్నది. అందుకే వారిని చాలా ప్రత్యేకమైన, మరియు భయాందోళనల సమయంలో ఎన్నుకోవడం జరిగింది. అల్లాహ్‌యే సర్వజ్ఞుడు, వివేకుడు. అతడు అన్ని అంశాలను వాటి సమయ సందర్భాలను అనుసరించి పూర్తి చేస్తాడు. నీటిని వాటికి అనుగుణమైన చెలిమల నుండి ప్రవహింప జేస్తాడు. ఈ క్రమంలోనే అతడు ఇబ్నే అబూ ఖుహాఫాపై ప్రేమపూర్వక దృష్టిని మరల్చాడు. వారికి ప్రత్యేకమైన మేలును చేశాడు. వారిని ఒంటరి వ్యక్తిత్వం గల మహోన్నతునిగా మల్చినాడు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు. వారు సంభాషించు వారిలోనే అత్యంత స్వచ్ఛపరులు.'' అనగా అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. అల్లాహ్ తాలా సంభాషించువారిలో వీరు అందరి కంటే నిజాయితి పరులు. ఏమని అన్నాడు. " ఇల్లా తన్‌సురూహు ఫఖద్ నసరహుల్లాహు ఇజ్ అఖ్‌రజహు ల్లజీన కఫరూ సానియస్‌నైని ఇజ్ హుమా ఫిల్ ఘారి ఇజ్ యఖూలు లి సాహిబిహీ లా తహ్‌జన్ ఇన్నల్లాహ్ మఅనా ఫ అన్‌జల అల్లాహు సకీనతహూ అలైహి వ అయ్యదహూ బిజునూదిన్ లం తరౌహా వ జఅల కలిమత ల్లజీన కఫరూ స్సుఫ్‌లా వ కలిమతు అల్లాహి హియల్ ఉల్‌యా వల్లాహు అజీజున్ హకీమ్.

(అత్తౌబహ్:40) అనగా: మీరు ఇతనికి (ప్రవక్తకు) సహాయము చేయకున్నను అల్లాహ్ (ముందు కూడ) అవిశ్వాసమును అవలంభించిన వారు అతనిని, అతడు ఇద్దరిలో ఒకడుగా ఉన్నప్పుడు (స్వస్థలము నుండి) వెడల గొట్టినప్పుడు అతనికి సహాయము చేసియున్నాడు. అప్పుడు అతడు తన సహచరునితో వారిద్దరు గుహలో ఉన్నప్పుడు " దు:ఖించకుము. నిశ్చయముగా అల్లాహ్ మనతో ఉన్నాడని" చెప్పుచుండెను. కనుక అల్లాహ్ అతనికి తన సహాయము అవతరింపజేసెను. అతనికి మీరు ఎన్నడూ చూడని సైన్యములతో సహాయము అందించెను. అవిశ్వాసము నవలంభించిన వారి మాటను వచ్చుచేసెను. అల్లాహ్ మాటనే నెరవేరును. అల్లాహ్ శక్తివంతుడు, వివేకవంతుడు. (సిర్రుల్ ఖిలాఫత అనువాదం, పుట 60-62, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 339)

హజ్రత్ అబూబకర్ రజికు కలల అర్థాలను తెలుపే విజ్ఞానం కూడ అధికముగా ఉండేది.

ఇలా లిఖించబడింది. కలలకు అర్థాలు చెప్పడంలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి చాలా నైపుణ్యాన్ని కల్గియుండేవారు. కలల అర్థాలు చెప్పడంలో వారికి చాలా ఎక్కువ ప్రజ్ఞత గలదు. ఈ క్రమంలోనే విశ్వనాయకుడైన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన కాలంలో వారు రజి కలలకు అర్థాలు కూడ చెప్పేవారు. ఇమాం ముహమ్మద్ బిన్ సీరైన్ రహ్మ ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిగారే అందరి కంటే ఎక్కువ కలల అర్థాలను తెల్పేవారు.

(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి రచన ముహ్మద్ ఇల్యాస్ ఆదిల్, పుట 174)

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు తెల్పినటు వంటి కొన్ని కలల అర్థాలను ఇక్కడ ప్రస్తావించబడును. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు. ఉహద్ నుండి మేము తిరిగి వస్తున్న సందర్భములో ఒక వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇలా విన్నవించుకున్నాడు. ఓ రసూలుల్లాహ్ (స)! నేను కలలో ఒక మేఘాన్ని చూశాను. దాని నుండి నెయ్యి మరియు తేనే కారుతుంది. ప్రజలు తమ దోసిళ్ళలతో వాటిని పట్టుకుంటున్నట్లుగా చూశాను. కొందరు ఎక్కువగా తీసుకుంటున్నారు, కొందరు తక్కువగా తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే నేను ఒక త్రాడును చూశాను. అది ఆకాశంను అంటిపెట్టుకొని ఉన్నది. నేను చూస్తుండగానే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ త్రాడు సహాయంతో పైకి వెళ్ళిపోయారు. ఆ తరువాత మరొక వ్యక్తి దానిని పట్టుకొని, దాని సహాయంతోనే పైకి వెళ్ళిపోయాడు. ఆ తరువాత మరొక వ్యక్తి ఆ త్రాడును పట్టుకొని దాని సహాయంతో అతడు కూడ పైకి వెళ్ళిపోయాడు. ఆ తరువాత మరొక వ్యక్తి వచ్చి దానిని పట్టుకోగా అది తెగిపోయింది. ఆ తరువాత అతని కోసం ఆ త్రాడు ముడివేయబడింది. ఆ త్రాడు సహాయంతో అతడు కూడ పైకి వెళ్ళిపోయాడు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! ఈ కలకు అర్థం చేప్పే అవకాశాన్ని నాకు ఇవ్వండి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ కలకు అర్థాన్ని చెప్పమని అనుమతినిచ్చారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. నీడనిచ్చు మేఘమనగా, ఇస్లాం ధర్మం. దాని నుండి తేనే మరియు నెయ్యికారిపోవడం అనగా ఖుర్‌ఆన్ మరియు దాని ప్రీతికరం, మాధుర్యం. ప్రజలు దాని నుండి తేనేను మరియు నెయ్యిని తీసుకుంటున్నారనగా ఖుర్‌ఆన్‌ను పొందుతున్నారు. అనగా ఖుర్‌ఆన్ బోధనలను నేర్చుకుంటున్నారు. కొందరు అధికముగా, మరికొందరు తక్కువగా. ఆకాశంను అంటిపెట్టుకున్న త్రాడు అనగా సత్యం. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యవంతులు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దాని సహాయంతో ఉన్నత శిఖరాలను అధిగమించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఒక వ్యక్తి దానిని తీసుకుంటాడు. అతడు కూడ ఉన్నత శిఖరాలను అధిగమించును. ఆ తరువాత మరొక వ్యక్తి దానిని తీసుకొనును. అతడు కూడ ఉన్నత శిఖరాలను అధిరోహించును. ఆ తరువాత మరొక వ్యక్తి వచ్చును. కాని అది కలుషితమగును. కాని అతని కోసం మరల

దానిని స్వచ్ఛముగా చేయబడును. తద్వారా అతడు కూడ దాని సహాయంతో ఉన్నత శిఖరాలను అధిరోహించును. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నీవు కొంత మేరకు సరిగా చెప్పావు. కొంత తప్పుగా చెప్పావు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఓ రసూలుల్లాహ్! నేను మిమ్ము సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రమాణంగా నిలబెట్టుతాను. నేను ఎంత వరకు సరిగా చెప్పాను? ఎంత వరకు తప్పు చెప్పాను? మీరు తప్పకుండా నాకు తెలుపండి అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ నీవు ప్రమాణం చేయవద్దు అని అన్నారు.

(సునన్ ఇబ్నే మాజా, కితాబు తాబీరు ర్రోయ, హదీస్ సంఖ్య 3918)

అనగా ఆ కలకు సరైన అర్థాన్ని ఆ సమయంలోనే వారికి తెలియజేయాలని హుజూర్ (స) భావించలేదు . అందుకే హుజూర్ (స) వారి రజితో నీవు ప్రమాణం చేయకుము. నీవు చెప్పినంతగానే ఉండనీవుము అని అన్నారు.

ఇబ్నే షహాబ్ ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక కలను చూశాను. ఆ కలను హజ్రత్ అబూబకర్ రజి ముందు వినిపించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నేను ఒక కలను చూశాను. అందులో నేను మరియు నీవు ఇద్దరం కలసి మెట్లు ఎక్కుచున్నాము. ఈ క్రమంలో నేను నీ కంటే రెండున్నర మెట్లు ముందున్నాను. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ మిమ్ములను మీరు ఆ దృశ్యాన్ని మీ కన్నులతో చూసేంత వరకు, మీకు ఆనందం కలిగెంత వరకు, మీ కన్నులకు చల్లదనం కలిగేంత వరకు ఈ భూమండలంపైనే ఉండనివ్వును గాకా!. వారు మూడు సార్లు ఈ విధముగానే పలికారు. అప్పుడు మూడవ సారి హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ అబూబకర్ ! నేను కలలో చూశాను. నేను నీవు ఇద్దరం కలిసి మెట్లు ఎక్కుచున్నాము. నేను నీ కంటే రెండున్నర మెట్లు పైకి ఎక్కినాను. అందుకు వారు రజి ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ మిమ్ములను తన కరుణా, క్షమాగుణాల వైపు తీసుకవెళ్ళును. నేను మీ తరువాత రెండున్నర సంవత్సరాల పాటు జీవించేఉంటాను.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 132, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

హజ్రత్ అబూబకర్ రజి ఆ కలకు ఈ విధముగా అర్థాన్ని చెప్పారు.

హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియసతీమణి హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. నేను ఒకరోజు ఒక కలను చూశాను. అందులో నా గదిలో మూడు చంద్రులు పడిపోవడాన్ని చూశాను. నా కలను నేను నా తండ్రిగారైన హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ముందు వినిపించాను. తరువాత కాలంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ ఆయిషా రజి గారి గదిలోనే సమాధి చేశారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఆయిషా రజితో ఇదిగో చూడుము నీ గదిలో నీ చంద్రులలో ఒక చంద్రుడు ఉన్నాడు. మిగిలిన చంద్రుల కంటే ఈ చంద్రుడు చాలా ఉత్తముడు అని అన్నారు.

(మోఅత కితాబుల్ జనాయిజ్, బాబ్ మా జాఅ ఫి దఫనిల్ మయ్యత, హదీస్ సంఖ్య 546, దారుల్ ఫికర్ బెహ్రుత్ 2002)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూ లైల రజియల్లాహ్ తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నల్లజాతికి చెందిన ఒక మేకల మంద నన్ను అనుసరిస్తున్నట్లుగా నేను చూశాను. వాటి వెనకాల మట్టి రంగులో ఉన్నటు వంటి మరొక మేకల మంద ఉన్నది. అందుకు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! ఈ అరబ్ ప్రజలు మిమ్ములను అనుసరిస్తారు, ఆ తరువాత అరబ్బేతరులు కూడ మిమ్ములను అనుసరిస్తారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. దైవదూతలు కూడ ఈ అర్థాన్నే చెప్పారు.

(ముసన్నిఫ్ ఇబ్నే అబూ షఅయిబా, సంపుటి 10, పుట 125, కితాబుల్ ఈమాన్ వ ర్రోయా హదీస్ 31101, అల్ ఫారుఖుల్ లిల్ హదీస 2008)

ఇవి కలల ప్రస్తావన.

ఇప్పుడు పురుషులలో ముందుగా ఎవరు ఇస్లాంను స్వీకరించారు ? అనే ప్రస్తావన.

ఈ ఆంశంను గూర్చి హజ్రత్ అబూబకర్ రజి గారే ఈ విధముగా తెలిపారు. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ ఇలా తెలిపారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రారంభకాలం నుండి చూస్తూనే వచ్చాను. వారితో కేవలం 5గురు బానిసలు, ఇద్దరు మహిళలు, మరియు హజ్రత్ అబూబకర్ రజి ఉండేవారు.

(సహి బుఖారి కితాబుల్ ఫజాయిల్ అస్హాబున్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం, బాబ్ ఖౌలన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం లౌ కుంత ముత్తఖిజన్ ఖలీలన్ హదీస్ సంఖ్య 3660)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు తమ రచన సీరతు ఖాతమున్నబియ్యీన్‌లో వివరణాత్మకమైన నోట్‌ను వ్రాసారు. వారు ఇలా వ్రాసారు. వారు ఈ ఆంశంను గూర్చి అనగా అందరి కంటే ముందు ఎవరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు? అని చర్చించారు. ఈ క్రమంలోనే వారు ఇలా వ్రాసారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మిషన్‌ను గూర్చి ప్రచారం ప్రారంభించినప్పుడు అందరి కంటే ముందుగా హజ్రత్ ఖదీజా రజి విశ్వసించారు. వారు ఒక్క క్షణం కూడ ఆలస్యం చేయలేదు. హజ్రత్ ఖదీజా రజి తరువాత పురుషులలో అందరి కంటే ముందుగా విశ్వసించిన వారిని గూర్చి చరిత్రకారులు భిన్నాభిప్రాయాలను వ్యక్తపరిచారు. కొందరు హజ్రత్ అబూబకర్ అబ్దుల్లాహ్ బిన్ అబూ ఖుహాఫా అని పేర్కొనగా, కొందరు హజ్రత్ అలీ రజి అని, ఆ సమయంలో వారికి 10 సంవత్సరాలు ఉన్నాయని పేర్కొన్నారు. మరి కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వతంత్ర బానిస అయినా హజ్రత్ జైద్ బిన్ హారిసా రజి అని పేర్కొన్నారు. కాని నా దృష్టిలో ఈ చర్చయే వ్యర్థమైనది. హజ్రత్ అలీ రజి హజ్రత్ జైద్ బిన్ హారిసా రజిలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబంలో పరిగణించబడుతారు. వారు హుజూర్ (స) పిల్లల వలే హుజూర్ (స)తో ఉండేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలపడం తోనే వారు విశ్వసించవచ్చును. (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయాలపై వారికి నమ్మకం మరియు విశ్వాసం ఉంటుంది. కావున వారు విశ్వసించారు అని పేర్కొనడం సరికాదు. ఎందుకనగా వారిది చిన్న వయస్సు, పైగా కుటుంబ సభ్యుల వలే ఉండేవారు. ) వారి వైపు నుండి మాటపూర్వకమైన అమోఘం అవసరమే ఉండదు. కావున వారి పేర్లను మధ్యలోకి తీసుకరావలసిన అవసరమే లేదు. మిగిలిన వారి విషయానికి వచ్చినచో అందరి కంటే ముందుగా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు యే సాంప్రదాయ బద్ధముగా, ముందుకు వచ్చి విశ్వాసాన్ని ప్రకటించారు.

హజ్రత్ అబూబకర్ రజి తమ మంచి తనం, సామర్థ్యముల దృష్ట్యా ఖురైష్‌లలో చాలా గౌరవనీయులుగా కొనసాగేవారు. ఇస్లాంలో కూడ వారికి ఇతర అనుచరులకు లభించని గొప్ప గౌరవం లభించింది. హజ్రత్ అబూబకర్ రజి ఒక క్షణం కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రకటనను అనుమానించలేదు. వినడంతోనే విశ్వసించారు. ఆ తరువాత వారు తమ పూర్తి శ్రద్ధను, ఆసక్తిని తమ ప్రాణాలను, ధనమును అన్నింటిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన ధర్మం కోసం అంకితం చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో అబూబకర్ రజిను ఎక్కువగా తమ సాన్నిహితునిగా చేసుకున్నారు. హుజూర్ (స) మృతి చెందిన తరువాత వారు రజి యే మొదటి ఖలీఫా అయ్యారు. తమ ఖిలాఫత్ కాలంలో కూడ వారు ఎన్నో అసాధారణమైన సామర్థ్యాలను, ధైర్యసహసాలను బహిర్గత పరిచారు. హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి యూరప్‌కు చెందిన ప్రముఖ విమర్శకుడు స్ప్రింగర్ ఇలా వ్రాసాడు. అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ఇస్లాం ప్రారంభంలోనే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు. దీని ద్వారా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా మోసపోవచ్చును గాని ఎవరిని మోసగించేవారు కాదని, మనస్ఫూర్తిగా వారు తమను తాము అల్లాహ్ ప్రవక్తననే నమ్మకాన్ని కల్గియుండేవారని ఎంతో స్పష్టముగా తెలుస్తుంది. సర్ విలియం మొయూర్ కూడ స్ప్రింగర్ యొక్క ఈ అభిప్రాయాన్ని ఏకీభవించాడు.

హజ్రత్ ఖదీజా రజి, హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజిల తరువాత హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు ప్రచారం వలన ఇస్లాంను స్వీకరించిన వారిలో 5గురు గోప్ప అనుచరులు ఉన్నారు.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

ఈ 5గురు ఇస్లాంలో చాలా పేరు ప్రఖ్యాత్యతలు గడించిన, ఉన్నతమైన స్థాయి కల్గిన అనుచరులుగా నిలిచిపోయారు. అత్యున్నత శిఖరాగ్ర స్థాయికి చేరిన వారిలో పరిగణించ బడేవారు. వారి పేర్లు ఈ విధముగా గలవు. మొదటి అనుచరులు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి, రెండవ అనుచరులు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, మూడవ అనుచరులు సఅద్ బిన్ అబీ వఖాస్, నాలుగవ అనుచరులు జుబైర్ బిన్ అవామ్, 5వ అనుచరులు తల్హా బిన్ ఉబైదుల్లాహ్. ఈ 5గురు అనుచరులు ఈ భూమండలంపైనే స్వర్గపు శుభవార్తను పొందిన 10 మందిలో కూడ ఉన్నారు. అనగా ఆౕ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శుభప్రదమైన నోటితో ప్రత్యేకముగా స్వర్గపు శుభవార్తను అందించిన 10 మందిలో వీరు కూడ ఉన్నారు. వీరు ఆౕ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి చాలా సన్నిహిత అనుచరులు, పైగా వీరు సలహాదారులుగా కూడ కొనసాగేవారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 121 -123)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఒక సందర్భములో జమాఅతు సభ్యులను ఉద్దేశించి ఆర్థిక త్యాగాన్ని గూర్చి ప్రకటన చేస్తూ ఆ సందర్భములో ఈ కథనాన్ని కూడ కలిపి ప్రసంగించారు. వారు ఇలా వ్రాసారు. "విశ్వాసులు ఇలాంటి ప్రోత్సహకాలను చూసి భయపడకూడదు" అనగా ఆర్థిక త్యాగపు ప్రోత్సహకాలను చూసిగాని లేదా త్యాగానికి గాని భయపడకూడదు. " పైగా సంతోషించాలి. అందరి కంటేముందుగా నా వరకు ఈ ప్రోత్సహం చేరుకున్నది అని గర్వించాలి. అతడు భయపడడు. పైగా దానిని గర్వముగా భావిస్తాడు. అల్లాహ్‌కు అతడు కృతజ్ఞతలు కూడ తెల్పుతాడు. అందరి కంటే ఎక్కువగా అల్లాహ్ మార్గంలో అతడు త్యాగాలు చేస్తుంటాడు. అతడు ఇతరుల కంటే ఎక్కువ స్థాయిని కూడ పొందుతాడు. హజ్రత్ అబూబకర్ రజి చేసిన త్యాగాలను చూసి లేది వారికి లభించిన సేవ సందర్భాలను చూసి అందరి కంటే ముందుగా తమకే ఎందుకు అవకాశం దొరికిందని వారు ఆలోచించారని ఎవరైన అంటారా?. " నాకే అవకాశం ఎందుకు దొరికింది అని వారు ఎప్పుడైన ఆలోచించి ఉంటారా?. " వారు ఎంతో సంతోషంతో తమను తాము ఆపదలోకి నెట్టుకొని దైవ మార్గంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. అందుకే వారు హజ్రత్ ఉమర్ రజికు లభించని గొప్ప ఉన్నత స్థానాన్ని పొందారు. ఎందుకనగా వారు మొదట విశ్వసించారు. అందుకే వారికి అందరి కంటే ముందుగా త్యాగం చేయు అవకాశం లభించినది. నిజానికి హజ్రత్ ఉమర్ రజి విశ్వసించిన సమయంలో కూడ కష్టాలు ఉన్నాయి. బాధించేవారు. నమాజ్‌లను చదువుకోనిచ్చేవారు కాదు. అనుచరులు తమ స్వస్థలాల నుండి వెళ్ళగొట్టబడ్డారు. మొదటి ప్రస్తానం ఎబిసీనియా వైపు జరిగింది. టర్కీల కాలం కూడ వారు విశ్వసించిన చాలా కాలం తరువాత ప్రారంభమైనది. అయినా కూడ హజ్రత్ అబూబకర్ రజి ప్రారంభకాలంలో విశ్వసించడం వలన, ప్రారంభ కాలంలో త్యాగాలు చేయిుటం వలన వారికి లభించిన స్థాయికి హజ్రత్ ఉమర్ రజి సమానంగా కూడ చేరుకోలేక పోయారు. ఈ కారణం వలనే ఒక సందర్భములో హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిల మధ్య విభేధాలు తలెత్తాయి. ఆ సమయంలో హుజూర్ (స) ఇలా అన్నారు. మీరు ఇస్లాంను వ్యతిరేకిస్తున్న సమయంలో హజ్రత్ అబూబకర్‌రజి ఇస్లాంను స్వీకరించారు. మీరు ఇస్లాంను వ్యతిరేకిస్తున్న సమయంలో వారు ఇస్లాంకు సహాయంను అందించారు. అలాంటప్పుడు ఇప్పుడు మీరు వారిని ఎందుకు బాధిస్తున్నారు. కావున వారు ముందుగా విశ్వసించడం వలన, త్యాగాలు చేయడం వలన ఆౕ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నిజానికి హజ్రత్ ఉమర్ రజి కూడ కష్టాలను ఎదుర్కొన్నారు, త్యాగాలు చేశారు. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజికు ముందు అవకాశం లభించినందుకు చాలా గర్వముగా ఉన్నది. మక్కా విజయం రోజున విశ్వసించే భాగ్యము కల్గినచో ఎంత బాగుండునో అని హజ్రత్ అబూబకర్ రజి ఆలోచించారని ఎవరైన చెప్పగలరా?. అందుకు భిన్నముగా ఒకవేళ వారి ముందు ప్రపంచానికే చక్రవర్తిని చేస్తామనే ఆశ చూపిన కూడ అట్టి ఆశను హజ్రత్ అబూబకర్ రజి ఎంతో హీనముగా తిరస్కరించేవారు. ఏ మాత్రం అంగీకరించేవారు కాదు. ఒక విధముగా చెప్పదలచినచో ఈ స్థాయికి ప్రతి ఫలముగా ఇవ్వజూపిన ప్రపంచపు చక్రవర్తిత్వంను కూడ తమ కాలితో తన్నడానికి కూడ ఇష్టపడేవారు కాదు. "

(మన్ అన్సారీ ఇల అల్లాహ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 9, పుట 30-31)

ఇది వారి త్యాగాల ప్రతిఫలము, ఈ విధముగా వారికి అల్లాహ్ తాలా ఒక్కొక్క స్థాయిని ప్రతిఫలముగా అందించాడు.

బానిసలను వదిలివేయు ఆంశంను గూర్చి ఈ విధముగా లిఖించారు: హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా అనేవారు. అబూబకరిన్ సయ్యదునా వ అఅతఖ సయ్యదనా యఅని బిలాలన్. (సహి బుఖారి, కితాబు ఫజాయిలుల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబి బిలాలి ఇబ్నే రబాహిన్, మౌలా అబూ బకరిన్, రజియల్లాహు అన్‌హుమా, హదీస్ సంఖ్య 3754)

అబూబకర్ మా నాయకుడు. వారు మా నాయకుడికి స్వతంత్రాన్ని కల్పించాడు. వారి అర్థం హజ్రత్ బిలాల్ రజి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇస్లాం ప్రారంభ కాలంలో తమ స్వంత ధనముతో 7 గురు బానిసలను విడిపించారు. వారు ఇస్లాంను స్వీకరించడం వలన వారిని చిత్రహింసలకు గురి చేసేవారు. ఆ బానిసల పేర్లు ఈ విధముగా గలవు. హజ్రత్ బిలాల్ రజియల్లాహ్ అన్‌హు, ఆమిర్ బిన్ ఫువైరహ్ రజియల్లాహ్ తాలాఅన్‌హు, జిన్నీర్ రజియల్లాహ్ తాలా అన్‌హా, నహదియ్య రజియల్లాహ్ అన్‌హా వారి కుమార్తే రజియల్లాహ్ తాలా అన్‌హా వారి కుమార్తే బనీ ముఅమ్మిల్‌కు చెందిన బానిసరాలు మరియు ఉమ్మే ఉబైయిస్. (అల్ అసాబతు ఫిల్ త్తమీజు స్సహాబతు , సంపుటి 3, పుట247, అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ , దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2001)

వ్యతిరేకులు కూడ హజ్రత్ అబూబకర్ రజి గారి మంచి తనాన్ని, సద్గుణాలను కొనియాడుతారు. ఈ క్రమంలోనే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నారు. " అబూబకర్ రజి లాంటి వ్యక్తితో మక్కా ప్రజలందరు కృతజ్ఞతతో వ్యవహరించేవారు. వారు సంపాదించిన ధనమును బానిసలను విడిపించుటకు ఖర్చు చేసేవారు. వారు రజి ఒకసారి మక్కాను వదిలి వెళ్ళిపోతున్నారు. ఒక సంపన్నుడు మార్గమధ్యలో వారిని కలిసారు. అతడు ఓ అబూబకర్ నీవు ఎక్కడికి వెళ్ళుతున్నావు? అని అడిగాడు. అందుకు వారు రజి నాకు ఈ నగరంలో ఎలాంటి రక్షణ లేదు. కావున నేనుడ ఇక్కడి నుండి వేరొక నగరానికి వెళ్ళిపోతున్నాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ సంపన్నుడు నీలాంటి వ్యక్తి ఈ నగరాన్ని వదిలి వెళ్ళినచో ఈ నగరం నాశనమై పోతుంది. నేను నీకు అభయాన్ని కల్పిస్తాను. కాని నీవు మాత్రం ఈ నగరాన్ని వీడి వెళ్ళకుము అని అన్నాడు. అప్పుడు వారు రజి ఆ సంపన్నుడి అభయంలో తిరిగి మక్కాకు వచ్చారు. వారు రజి ఉదయం మేల్కొనగానే ఖుర్‌ఆన్ కరీంను పారయణం చేసేవారు. ఫలితముగా మహిళలు, పిల్లలు గోడలకు చేవులు పెట్టి ఖుర్‌ఆన్ పారయణంను వినేవారు. ఎందుకనగా వారి స్వరం చాలా మధురముగా, బాధతప్తంగా, వినసొంపుగా ఉండేది. ఖుర్‌ఆన్ కరీం అరబీ భాషలో ఉన్నందున ప్రతి మహిళ, ప్రతి పురుషుడు, పిల్లలు చాలా సులువుగా అర్థం చేసుకునేవారు. ప్రభావితులయ్యేవారు. ఈ విషయం మక్కా వారికి తెలియగా ఇలాగైతే మక్కా వారందరు అధర్ములు అవుతారు అని వారు గొడవకు దిగేవారు. చివరికి ప్రజలు ఆ సంపన్నుడి వద్దకు చేరుకొని నీవు ఆ వ్యక్తికి ఎందుకు అభయాన్ని ఇచ్చావు? అని అడిగారు. ఆ సంపన్నుడు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వచ్చి మీరు ఇలా ఖుర్‌ఆన్‌ను పారయణం చేయకండి, మక్కా ప్రజలు కోపగిస్తున్నారు అని అన్నాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అతనితో ఇలా అన్నారు. అలాగైనచో మీరు మీ అభయాన్ని వెనుకకు తీసుకోండి. నేను పారయణం చేయకుండా ఉండలేను అని అన్నారు. అలా ఆ సంపన్నుడు తన అభయాన్ని వెనుకకు తీసుకున్నాడు. ఇది వారి రజి యొక్క ధార్మికత మరియు పవిత్రతల యొక్క బలమైన నిదర్శనం. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ ప్రజలు తీవ్రముగా వ్యతిరేకించేవారు. హుజూర్ (స)ను దూషించేవారు. కాని అబూబకర్ రజి గారి పవిత్రత పట్ల మక్కా వారు ఎంతటి నమ్మకాన్ని కల్గియుండేవారనగా ఆ సంపన్నుడు ఒకవేళ మీరు ఈ నగరంను వీడినచో

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

ఈ నగరమే నాశనం అవుతుందని అన్నారు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 10, పుట 327)

నమాజ్‌ను చదువించు అంశంను గుర్చి ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు లేని సమయంలో కొంత మందికి మాత్రమే మస్జిద్‌లో నమాజ్ చదువించే భాగ్యము కల్గేది. వారిలో హజ్రత్ అబూబకర్ రజి ఒకరు. హజ్రత్ అబూబకర్ రజికు లభించిన మరొక ప్రత్యేకత ఏమిటనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చివరి కాలంలో ప్రత్యేకించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాల మేరకు నమాజ్ చదువించే భాగ్యాన్ని పొందారు. ఈ అంశంను గుర్చి భిన్న కథనాలు గలవు. హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రజలలో అబూబకర్ ఉన్నప్పుడు వారు గాకుండా మరెవరు కూడ నమాజ్ చదువించడం సబబు కాదు. (సునన్ త్రిర్మిజి, కితాబుల్ మనాఖిబ్, బాబ్ మనాఖిబు అబూబకర్ రజి, హదీస్ సంఖ్య 3673)

అస్వద్ ఇలా ఉల్లేఖించారు. మేము హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా సన్నిధిలో ఉన్నాము. ఆ తరుణంలో మేము నమాజ్‌ను క్రమం తప్పకుండా చదువే మరియు నమాజ్ యొక్క ప్రాధాన్యతను గుర్చి చర్చించుకోసాగాము. అప్పుడు వారు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లహు అలైహి వసల్లం మరణానికి ముందు వచ్చిన అనారోగ్య సమయంలో ఒకసారి నమాజ్ సమయం అయింది. అజాన్ కూడ ఇవ్వడం జరిగింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ రజిను నమాజ్ చదువించమని ఆదేశించారు. అందుకు హుజూర్ (స)కు వారు చాలా మృధు స్వభావికులు, నమాజ్ చదువించుటకు వారు మీ చోట నిలబడినచో వారు నమాజ్ చదువించలేక పోతారు అని విన్నవించుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల మొదటి సారి వలే ఆదేశించారు. ప్రజలు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వారు మృదు స్వభావికులు అని విన్నవించుకున్నారు. హుజూర్ (స) మూడవసారి మరల ఆదేశిస్తూ మీరు యూసూఫ్ తెగకు చెందిన వారి వలే ఉన్నారు అని అన్నారు. అనగా వారు కూడ ఇలగే మాట్లాడేవారు.

ప్రజలకు నమాజ్ చదువించమని అబూబకర్ కు చెప్పండి అని ఆదేశించారు.

అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ప్రజలకు నమాజ్ చదువించుటకు ముందుకు వచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొంత ఉపశమనంను పొందినట్లుగా భావించిన తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ నమాజ్ కొరకు మస్జిద్‌కు బయలుదేరినారు. హుజూర్ (స) కు ఇద్దరు వ్యక్తులు తమ భుజాల ద్వారా సహాయంను అందిస్తున్నారు. మరల వారు రజి ఇలా తెలిపారు. నాకు ఆ దృశ్యం ఎంతగా గుర్తున్నది అనగా ఇప్పుడు నా కన్నుల ముందే జరుగుతున్నట్లుగా, చూస్తున్నట్లు ఉన్నది. హుజూర్ (స) కాళ్ళు అనారోగ్యం కారణముగా నేలపై గీతలు గీసుకుంటూ వస్తున్నాయి. అనగా సరిగ్గా నడవలేక పోతున్నారు. అడుగులు తీసి అడుగులు వేయలేక పోతున్నారు. అందువలన కాళ్ళు నేలకు రాసుక పోతున్నాయి. హుజూర్ (స)ను రావడం గమనించిన హజ్రత్ అబూబకర్ రజి వెనుకకు జరుగుటకు ప్రయత్నించారు. కాని దైవ ప్రవక్త సల్లల్లహు అలైహి వసల్లం సైగ చేస్తూ అక్కడే ఉండమని సూచించారు. అలా హుజూర్ (స) ను తీసుకవచ్చారు. హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజికు ఒక ప్రక్కన కూర్చున్నారు. అఅముష్‌ను ఆ సమయంలో దైవ ప్రవక్త నమాజ్‌ను చదువించారా? లేక హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) ఆధ్వర్యంలో నమాజ్ చదివారా? ప్రజలు అబూబకర్ రజి గారి నమాజ్ ను ఆధారం చేసుకొని నమాజ్ చేయసాగారా? అని అడిగారు. అందుకు వారు తలతో అవును అన్నట్లుగా సైగా చేశారు. హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజికు ఎడమ వైపున కూర్చున్నారు. హజ్రత్ అబూబకర్ రజి నిలబడి నమాజ్ చదువుతున్నారు. (సహి బుఖారి కితాబుల్ అజాన్, బాబ్ హద్దుల్ మరీజ అన్ యష్‌అదుల్ జమాఅత్ హదీస్ సంఖ్య 664)

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ అన్సారీ రజి ఇలా ఉల్లేఖించారు. ఈ కథకుడు తనకు చెప్పినట్లుగా తెలిపారు. వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించారు, సేవ చేశారు, సాన్నిహిత్యంను పొందారు. మరల ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతికి కారణమైన అనారోగ్యంలో ప్రజలకు హజ్రత్ అబూబకర్ రజి నమాజ్ చదువించేవారు. అలా సోమవారం రోజున కూడ వారు రజి నమాజ్ చదువించుతున్నారు. నేను వరుసలలో నిలబడి ఉన్నాను. ఆ తరుణంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ గదియొక్క పరదాను పైకి ఎత్తి చూశారు. హుజూర్ (స) మమ్ములను చూస్తున్నారు. హుజూర్ (స) నిలబడి ఉన్నారు. హుజూర్ (స) ముఖము ఖుర్‌ఆన్ పుట వలే మెరుస్తుంది. హుజూర్ (స) ఆనందంతో చిరునవ్వు చిందిస్తున్నారు. మేము దైవ ప్రవక్తను చూస్తున్నందు వలన హుజూర్ (స) మమ్ములను చూసి నవ్వుతున్నారని మేము భావించాము. అంతలోనే హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు తమ అరికాళ్ళ ద్వారా వెనుకకు జరుగుటకు ప్రయత్నిస్తున్నారు. తద్వారా వరుసలో కలువ వచ్చునని చూశారు. పైగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించుటకు బయటికి వచ్చారని కూడ భావించి ఉండవచ్చును. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సైగ చేస్తూ మీ నమాజ్‌ను పూర్తి చేయండి అని తెల్పుచూ ఆ పరదాను క్రిందికి వేశారు. ఆ తరువాత హుజూర్ (స) ఆ రోజునే మృతి చెందారు.

(సహి బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ అహలుల్ ఇల్మ్ వల్ ఫజల్ అహఖ్ఖు బిల్ అమాతు, హదీస్ సంఖ్య 680)

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆయా రోజులలోనే ఒకసారి హజ్రత్ ఉమర్ రజి నమాజ్ చదువించారు. ఆ ఘటనకు చెందిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జమఅ ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్ర అనారోగ్యమునకు గురైనప్పుడు నేను కూడ ముసల్మానుల సమూహంతో పాటు హుజూర్ (స) సన్నిధిలో ఉన్నాను. హజ్రత్ బిలాల్ రజి హుజూర్ (స)ను నమాజ్ కొరకు పిలిచారు. అందుకు హుజూర్ (స) మరెవరినైన నమాజ్‌ను చదువించమని కోరండి అని సూచించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జమఅ రజి బయటికి వచ్చి చూడగా హజ్రత్ ఉమర్ రజి ప్రజల మధ్యలో ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి వారి మధ్యలో లేకుండెను. మరల ఇలా తెలిపారు. నేను వారితో ఇలా అన్నాను. ఓ ఉమర్ రజి! నిలబడండి, ప్రజలకు నమాజ్‌ను చదువించండి. అందుకు వారు ముందుకు వెళ్ళారు. అల్లాహ్ అక్బర్ అని పలికారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి స్వరాన్ని విన్నారు. (హజ్రత్ ఉమర్ రజి గారి స్వరము గట్టిగా, బిగ్గరగా ఉండేది.) అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ ఎక్కడ? అని అడిగారు. అల్లాహ్ ఈ చర్యను వ్యతిరేకిస్తున్నాడు, ముసల్మానులు కూడ అని అన్నారు. అల్లాహ్ ఈ చర్యను వ్యతిరేకిస్తున్నాడు. ముసల్మానులు కూడ అని అన్నారు. హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజిను పిలిపించారు. వారు రజి వచ్చారు. అప్పటి వరకు హజ్రత్ ఉమర్ రజి నమాజ్‌ను చదువించారు. అయినా కూడ వారు రజి (అబూబకర్ రజి) ప్రజలకు నమాజ్ చదువించారు. ఇలాంటి ఒక కథనము కూడ ఉన్నది.

మరొక కథనములో ఈ విధముగా ఉన్నది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజి స్వరాన్ని విన్నారు. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వచ్చారు. ఎంతగా అనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శుభప్రదమైన తలను తమ గదిలో నుండి బయటికి తీసి పైకి త్రొంగిచూస్తూ ఇలా అన్నారు. కాదు కాదు కాదు. ఇబ్నే అబూ ఖుహాఫాయే ప్రజలకు నమాజ్ చదువించవలసింది. హుజూర్ (స) అలా అయిష్టాన్ని తెలిపారు.

(సునన్ అబూ దావూద్, కితాబు సున్నతు, బాబ్ ఫి ఇస్తిఖిలాఫ్ అబూబకర్ రజి హదీస్ సంఖ్య 4660-4661)

ఈ కథనానికి చెందిన మిక్కిలి వివరణ మస్నద్ అహ్మద్‌లో కూడ పొందుపర్చడం జరిగింది. హజ్రత్‌ఉమర్ రజికు ఈ విషయాన్ని గుర్చి తెలియగా వారు

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్
SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జమ్అ ను పిలిపించి ఎందుకనగా వారే హజ్రత్ ఉమర్ రజితో మీరు నమాజ్ చదువించండి అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి నన్ను నమాజ్ చదువించమని బహుశా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే ఆదేశించి ఉండవచ్చునని భావించాను లేనిచో నేను ఎన్నడు అలా నమాజ్ చదువించేవాడిని కాదు అని మందలించారు. అందుకు వారు అనగా అబ్దుల్లాహ్ బిన్ జమ్అ రజి గారు లేదు. హజ్రత్ అబూబకర్ రజి కనిపించనందున నేనే వారి తరువాత ప్రజలకు నమాజ్ చదువించుటకు మీరే అర్హులని భావించాను, అందుకే నేను మీ వద్దకు వచ్చి నమాజ్ చదువించమని విన్నవించుకున్నాను. నాకు ప్రత్యక్షముగా చెప్పలేదు అని సమాధానం ఇచ్చారు. ఇది మస్నద్ అహ్మద్‌కు చెందిన కథనము.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 6, పుట 412-413, హదీస్ అబ్దుల్లాహ్ బిన్ జమ్అ, హదీస్ సంఖ్య 19113, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998)

వారి ప్రియమైన సంతానం గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఒక రచయిత ఇలా వ్రాసారు. హజ్రత్ అబూబకర్ రజికు తమ సంతానం పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. వారు తమ మాటల ద్వారా తమ చేతల ద్వారా ఈ విషయాన్ని వ్యక్తపరిచేవారు. వారి పెద్ద కుమారుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ వేరుగా ఉండేవారు. అయినా కూడ వారి ఇంటి ఖర్చులన్నింటిని హజ్రత్ అబూబకర్ రజియే చెల్లించేవారు. హజ్రత్ అబూబకర్ రజి గారి పెద్ద కుమార్తే హజ్రత్ అస్మా రజి గారి వివాహం హజ్రత్ జైద్ బిన్ అవామ్ రజితో జరిగింది. వారు ప్రారంభంలో చాలా కష్టముగా జీవితాన్ని కొనసాగించేవారు. ఇంట్లో పని మనిషిని గాని సేవకుడిని గాని పెట్టుకునే స్థోమత కూడ వారికి లేకుండెను. అందువలన హజ్రత్ అస్మా రజియే స్వయముగా అన్ని పనులను చేసుకునేవారు. పిండి పిసికేవారు, అన్నం వండేవారు, నీళ్ళు పట్టేవారు, బొక్కెనను కుట్టుకునేవారు. చాలా దూరం నుండి ఖర్జూరములను తలపై మోసుకొచ్చేవారు, గుర్రానికి ధానాను తీసుకొచ్చేవారు. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజికు వారి పరిస్థితులను గూర్చి తెలియగా వారు రజి ఒక సేవకుడిని పంపేవారు. అతడు గుర్రాలకు ధానా తీసుకవచ్చేవాడు. వాటిని కాపాల కాసేవాడు. హజ్రత్ అస్మా రజి ఇలా అనేవారు. మా తండ్రిగారు ఒక సేవకున్ని పంపి నాకు పని నుండి స్వేచ్ఛను కల్పించారు.

(సహి బుఖారి, కితాబున్నికాఅ బాబ్ అల్ ఘైరతు, హదీస్ సంఖ్య 5224)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూబకర్ రజికు తమ శ్రీమతి ఆతిక పట్ల అమితమైన ప్రేమాభిమానాలుఉండేవి. అందువలన వారు జిహాద్ కోసం వెళ్ళడంను వదిలివేశారు. హజ్రత్ అబూబకర్ రజి ఈ విషయాన్ని ఎంత మాత్రం సహించలేక పోయారు. కావున వారు హజ్రత్ అబ్దుల్లాహ్‌తో " నీవు నీ భార్య కారణంగా జిహాద్‌కు వెళ్ళడం వదిలి వేశావు. కావున నీవు నీ భార్యకు విడాకులు ఇవ్వుము" అని అన్నారు. అందుకు వారు తమ తండ్రి ఆదేశాన్ని పాటించారు. కాని ఆతికతో విడిపోయిన కారణంగా చాలా బాధ తప్త కవిత్వాన్ని పలికారు. హజ్రత్ అబూబకర్ రజి చెవులకు ఆ పంక్తులు వినపడగానే వారి మనస్సు కరిగిపోయింది. అందువలన వారు రజి అబ్దుల్లాహ్‌తో తిరిగి తమ భార్యతో జీవితాన్ని కొనసాగించమని అనుమతినిచ్చారు.

(సీరత్ ఖలీఫతుర్రసూలు సల్లల్లాహు అలైహి వసల్లం సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి రచయిత తాలిబే హాష్మి, పుట 349-351, హసనాతు అకాడమి లాహోర్)

హజ్రత్ బరాఅ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ రజితో పాటు నేను వారి కుటుంబ సభ్యుల మధ్యకు చేరుకున్నాను. అక్కడ వారి రజి కుమార్తే హజ్రత్ ఆయిషా రజి జ్వరం వలన పడుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. వారు రజి అనగా హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఆయిషా రజి బుగ్గలపై ప్రేమతో ముద్దాడినారు. వారి ఆరోగ్య స్థితిని తెలుసుకోవడం కోసం ఓ నా కుమార్తే! నీ ఆరోగ్యం ఎలా ఉన్నది? అని అడగడాన్ని నేను చూశాను.

( సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ హిజ్రతు న్నబియ్యు (స) వ అస్‌హాబహు హదీస్ సంఖ్య 3918)

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్.

సమాప్తం.

## హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) జీవిత చరిత్ర
## (మానవ విలువల స్థాపన వెలుగులో)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఒక ఖుద్సీ హదీసులో అల్లాహ్ తఆలా ఉటంకిస్తూ ఇలా తెల్పినాడు;- "అరద్‌తు అన్ ఉఅరఫ ఫఖలఖ్తూ ఆదమ"

(ముజీలుల్ ఖిఫాఇ వల్ అల్‌బాసి, సంపుటి-2, పేజీ-133)

అల్లాహ్ తఆలా ఇలా తెల్పినాడు;- నేను గుర్తించబడాలనే ఉద్దేశ్యంతోనే ఆదమ్‌ను సృష్టించినాను. మరొక హదీసులో అల్లాహ్ తఆలా ఇలా తెల్పినాడని'హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు;- "ఖలకల్లాహు ఆదమ అలా సూరతిహీ"

(బుఖారీ కితాబుల్ ఇస్తైజాన్ బాబ్ బదవుల్ అజాన్)

అనగా;- అల్లాహ్ తఆలా ఆదమ్‌ను తన రూపము, గుణ,గణాలపై పుట్టించినాడు. ఐతే అల్లాహ్‌కు ఎలాంటి రూపము లేదని గమనించాలి, దీనర్థం ఏమిటంటే...మానవుడు, తాను సరైన మానవునిగా మారితే అల్లాహ్ తఆలా లక్షణాలకు, గుణాలకు ప్రతిరూపం అవుతాడు. అయితే మానవుడు అంటే ఏమిటో ఇప్పుడు మనం గమనించాలి. మానవుడు అంటే రెండు ప్రేమలు గలవాడు. అంటే మానవునిలో రెండు ప్రేమలు ఉంటాయన్నమాట. ఒకటి అల్లాహ్ పై ప్రేమ, రెండు ఆయన ప్రాణుల పై ప్రేమ.

అల్లాహ్ తఆలా ప్రతి మానవునిలోనూ ఈ రెండు ప్రేమలను ఏర్పాటు చేసినాడు. అయితే ఈ రెండు ప్రేమలు కొందరిలో ఎక్కువగానూ' మరికొందరిలో తక్కువగానూ ఉంటాయి. ఇంకొందరిలో వారి దుష్కార్యాల వల్ల పూర్తిగా అంతరించిపోయి మనుషుల్లో మరియు జంతువుల్లో తేడా నశిస్తుంది.

అల్లాహ్ తఆలా మానవ జాతిలో ఈ రెండు ప్రేమలు అత్యున్నతస్థాయిలో గల ఒక మానవుణ్ణి సృష్టించినాడు. వారు దైవ ప్రేమలో, సామీప్యతలో ఉన్నత స్థాయికి చేరుకుని తుదకు దైవంలో ఎంతగా లీనమయ్యారంటే... వ్యతిరేకులు సైతం 'అషిఖ ముహమ్మదున్ రబ్బహూ' అనగా! ముహమ్మద్ తన ప్రభూలో లీనమైపోయాడు' అనేవారు. అలాగే ప్రాణుల పట్ల గల సానూభూతి, జాలి వల్ల స్వయంగా అల్లాహ్ తఆలాయే 'రహ్మతుల్లిల్‌ఆలమీన్, రఊఫున్ మరియు రహీమ్' అనగా! ప్రపంచానికి దయాసాగరుడు, దయామయుడు మరియు అతి దయాళువు అనే బిరుదులను ప్రసాధించినాడు.

కావున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం అల్లాహ్, ఆయన ప్రాణుల పై ప్రేమాభిమానం, సానుభూతిలో అత్యున్నత స్థాయిలో ఉన్నారు. అందు వల్లనే వారు(స) 'పరిపూర్ణ మానవుడు' అనబడ్డారు.

అహ్మదియ్య జమాత్ స్థాపకులు, హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) గారి సత్య ప్రేమి వారు(స.అ.స) పరిపూర్ణ మానవుడు అని తెల్పుతూ ఇలా పేర్కొన్నారు;- "ఆ మహోజ్వలమైన కాంతి మానవునికే ప్రసాధించబడినా మానవులందరిలో సర్వోత్తముడైన మానవునికే అది విశేషంగా అనుగ్రహించబడింది. ఆ కాంతి దైవ దూతల్లోనూ లేదు, నక్షత్రాల్లోనూ లేదు, సూర్య,చంద్రుల్లోనూ లేదు, అది భూమి మీద ఉన్న మహా సముద్రాల్లోనూ, నదుల్లోనూ లేదు. అది నవ రత్నాల్లోనూ, పద్మరాగాల్లోనూ, ఇంద్రనీలాల్లోనూ మరియు మౌక్తికాల్లోనూ, వజ్రవైఢూర్యాల్లోనూ లేదు. ఆ కాంతి భూమ్యాకాశపు ఏ పదార్థంలోనూ లేదు. అది కేవలం పరిపూర్ణ మానవునిలోనే కలదు. ఆ పరిపూర్ణ మానవుడు మరెవరో కాదు సర్వోత్తముడు మరియు అత్యున్నతుడు, ఆ మహామనిషి' మన నాయకుడు, యజమాని మరియు ప్రవక్తల నాయకుడు, పరిశుద్ధులకు అధిపతి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం". (ఆయిన కమాలాతె ఇస్లాం, రూహానీ ఖజాయిన్- సంపుటి-5, పేజీ-160-161)

ఆ పరిపూర్ణ మానవుడు ప్రపంచంలో ఏ విధంగా మానవ విలువల స్థాపనకు కృషి చేసినాడో' సమయానుసారం అల్లాహు దయతో కొన్ని విషయాలను మీకు తెలిపే ప్రయత్నం చేస్తాను.

గౌరవ శ్రోతలారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం అవతరణకు పూర్వం మనిషికి ఎలాంటి విలువ లేదు, మానవ హక్కుల భావనే లేదు. బలవంతుడిదే అధికారం అన్నట్లుగా ఉండేది. స్త్రీలు, బానిసలు, పనిమనుషులు వీరందరు బలహీన వర్గాలుగా భావిచబడేవారు. ఆ కాలంలో కేవలం అరబ్ దేశంలోనేగాక అనేక అభివృద్ధి చెందిన దేశాల్లోనూ (15వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి జీవితపు మరియు చారిత్రాత్మక ఘట్టాల ప్రస్తావన కొనసాగుతుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారికి ఎలాంటి స్థాయి ఉండేది అనే విషయాన్ని గతంలోనే ప్రస్తావించాను. ఇప్పుడు కూడ ఆ ప్రస్తావనయే కొనసాగుతుంది. దీని ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు రజిను తమ ఉత్తరాధికారిగా ప్రకటించాలని కూడ అర్థం అవుతుంది.

ఏ విధముగానైతే హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ కాలంలో పైఘామ్ వర్గానికి చెందిన వారు నాపై ఆరోపణలు చేసారో, నాకు తలవంపులు తెచ్చుటకు ప్రయత్నించారో అదే విధముగా వారు ప్రయత్నించారు. అందుకే అల్లాహ్ తాలా హజ్రత్ ఆయిషా రజిపై ఆరోపణలు చేయబడిన ఘటన తరువాత ఖిలాఫత్‌ను గూర్చిన ప్రస్తావనే చేశాడు.

అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌కు ఈ ఘటన ద్వారా కలిగే ప్రయోజనం ఏమిటనగా హజ్రత్ అబూబకర్ రజి ప్రజల దృష్టిలో లోకువైపోతారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వారి సంబంధాలు చెడిపోతాయి. వారు ఏర్పాటు చేస్తున్న వ్యవస్థలో పగులు వస్తాయి అని భావించసాగాడు. ఇస్లామీయ వ్యవస్థ స్థాపించడం అసాధ్యమని అతడు ఆలోచించసాగాడు.

ఖుర్బాని రోజు రాగానే హజ్రత్ అలీ రజి నిలబడ్డారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విధముగానే ప్రజలలో ఆయా విషయాలను చదివి వినిపించారు.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. మొదటి ప్రస్తావన గౌ॥ ముహమ్మద్ దావూద్ జఫర్ గారిది. వీరు చౌద్రీ ముహమ్మద్ యూసుఫ్ గారి కుమారులు. మురబ్బి సిల్‌సిలా. ఇక్కడ యుకేలో రఖీం ప్రెస్‌లో పని చేసేవారు. 16 నవంబర్ న వారు మృతి చెందారు. వారి వయస్సు 48 సంవత్సరాలు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

ఇప్పుడు నేను పరోక్ష జనాజలను గూర్చిన ప్రస్తావన చేయుదును. మొదటి ప్రస్తావన రుఖియా షమీమ్ బుష్రా గారిది. వీరు క్రీ॥శ॥కరం ఇలాహీ జఫర్ మాజి ముబల్లిఘ్ స్పేయిన్ గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

మూడవ ప్రస్తావన తాహిరా హనీఫ్ సాహెబా గారిది. వీరు సయ్యద్ జైనులాబిదీన్ వలిఉల్లాహ్ షా గారి కుమార్తె. మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి కుమారుడైన మిర్జా హనీఫ్ అహ్మద్ గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితమే వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు.

అల్లాహ్ తాలా వీరిని కూడ మన్నించుగాకా!, కరుణించుగాకా! వీరి పూర్వీకుల పాదాల చెంత వీరికి చోటును ప్రసాదించుగాకా!. వీరి సంతానానికి కూడ వీరి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించు గాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 18 నవంబర్ 2022, (18 నభువ్వత్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ۔
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ۔

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారి జీవితపు మరియు చారిత్రాత్మక ఘట్టాల ప్రస్తావన కొనసాగుతుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారికి ఎలాంటి స్థాయి ఉండేది అనే విషయాన్ని గతంలోనే ప్రస్తావించాను. ఇప్పుడు కూడ ఆ ప్రస్తావనయే కొనసాగుతుంది. దీని ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు రజిను తమ ఉత్తరాధికారిగా ప్రకటించాలని కూడ అర్థం అవుతుంది. మరొక విధముగా చెప్పదలచినచో అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ రజినే హుజూర్ (స) తరువాత వారి ఖలీఫాగా ఎన్నుకుంటాడు అని సంకేతపూర్వకముగా చెప్పినట్లుగా భావించ వచ్చును.

ఈ క్రమంలోనే హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనారోగ్యములో నాతో అబూబకర్‌ను మరియు నా సోదరుడిని తమ వద్దకు పిలిపించుము, వారితో నేను ఒక పత్రాన్ని వ్రాయిస్తాను అని అన్నారు. ఎందుకనగా ఎవరైన కోరుకునే వారు కోరుకోవచ్చును, లేదా నేను ఇతరుల కంటే ఎక్కువ అర్హుడను అని ప్రకటన కూడ చేసుకోవచ్చును అని నేను భయపడుతున్నాను. కాని అల్లాహ్ మరియు విశ్వాసులు మాత్రం అబూబకర్ ను గాకుండా మిగిలిన వారిని తిరస్కరిస్తారు. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిలు స్సహాబ, బాబ్ మిన్ ఫజాయిలు అబూబకర్ రజి హదీస్ సంఖ్య 6181) అనగా మరెవరైన తనకు తాను ప్రకటించుకున్నచో ప్రజలు తిరస్కరిస్తారు. హజ్రత్ అబూబకర్ రజి గారే ఖలీఫాగా ఎన్నుకోబడుతారు.

మరల హజ్రత్ హుజైఫా బిన్ యమన్ రజిగారి మరొక కథనము గలదు. వారు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నేను మీలో ఎన్ని రోజుల వరకు ఉంటానో నాకే తెలియదు. కావున మీరు నన్ను అనుసరించండి. నా తరువాత ఎన్నుకొనుబడు వారిని కూడ అనుసరించండి. అనగా హుజూర్ (స) అబూబకర్ రజి మరియు ఉమర్ రజి ల వైపు సూచించారు.

(సునన్ ఇబ్నే మాజా, కితాబుస్సునతు, బాబ్ ఫీ ఫజాయిలు స్సహాబ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హదీస్ సంఖ్య 97)

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. హుజూర్ (స) ఇలా తెలిపారు. ఒకసారి నేను నిద్రపోయాను. కలలో నేను ఒక బావి వద్ద ఉండడాన్ని చూశాను. అక్కడ ఒక బొక్కెన కూడ ఉన్నది. అల్లాహ్ కోరినంతగా నేను ఆ బావిలో నుండి నీళ్ళు త్రోడాను. ఆ తరువాత ఇబ్నే అబూ ఖుహాఫా ఆ బొక్కెనను తీసుకున్నారు. వారు ఒకటి లేదా రెండు బొక్కెనల నీటిని త్రోడినారు. వారు చాలా బలహీనముగా నీళ్ళను త్రోడినారు. అల్లాహ్ తాలా వారి బలహీనతలను కప్పిపుచ్చుతు వారిని మన్నించుతాడు. ఆ తరువాత ఆ బొక్కెన ఒక కొప్పెనలా మారింది. అనగా ఒక పెద్ద మరియు వెడల్పు తోలు సంచిగా మారింది. ఇబ్నే ఖత్తాబ్ దానిని తీసుకున్నాడు. ఆ తరువాత నేను ఉమర్ వలే నీళ్ళను త్రోడునట్టి దిట్టమైన, ఉత్సాహవంతమైన వ్యక్తిని మరెక్కడ చూడలేదు. ఎంతగా నీళ్ళు త్రోడినారనగా ప్రజలందరు సంతృప్తి చెందారు. అందరు వారి వారి నివాసాలకు వెళ్ళి ప్రశాంతముగా కూర్చున్నారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిలు అస్‌హాబు న్నబి (స), బాబ్ ఖౌలన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం లౌ కుంత ముత్తఖిజా హదీస్ సంఖ్య 3664) అనగా హజ్రత్ అబూబకర్ రజి మరిము ఉమర్ రజిలు ఇరువురిని గూర్చి హుజూర్ (స) తమ తరువాత వారు ఖలీఫాలు అవుతారు అని ఈ విధముగా తెలిపారు.

ఇఫ్క్ ఘటనలో హజ్రత్ అబూబకర్ రజి గారి వ్యవహారశైలి, వారి ప్రత్యేకతలను గూర్చి గత అనుచరుల ప్రస్తావనలో కూడ తెలుపడం జరిగింది. ఇక్కడ ఒక విషయాన్ని చాలా సంక్షిప్తముగా తెల్పుతాను. తద్వారా హజ్రత్ ఆయిషా రజిపై ఆరోపణలు చేయడం వలన వారిపై ఒక పర్వతం పడినట్లుగా వారి పరిస్థితి అయ్యింది. అయినా కూడ హజ్రత్ ఆయిషా రజి గారి తండ్రికి తన కూతురు పై కన్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పైనే ఎక్కువ ప్రేమ, గౌరవం ఉ

ఒడేది. వారు రజి ఈ సమయం మొత్తం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ స్థితిలో హజ్రత్ ఆయిషా రజిను ఉండమని ఆదేశించారో ఆ స్థితిలోనే వారు రజి కూడ తమ కుమార్తేను ఉండునట్లు జాగ్రత పడ్డారు. ఒక సమయంలో హజ్రత్ ఆయిషా రజి తమ తల్లిదండ్రుల ఇంటికి రాగా హజ్రత్ అబూబకర్ రజి వెంటనే వారిని వారి ఇంటికి తిరిగి పంపించారు. ఈ ఘటనను గూర్చి బుఖారిలో ఈ విధముగా ఉన్నది. ఇఫ్క్ ఘటన సందర్భములో హజ్రత్ ఆయిషా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి అనుమతి తీసుకొని ఒక సేవకురాలితో కలిసి తమ తల్లిదండ్రుల ఇంటికి వచ్చారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. నేను ఇంట్లోకి ప్రవేశించాను. ఆ సమయంలో నేను నా తల్లిగారైన ఉమ్మే రోమాన్‌ను ఇంట్లోని క్రింది భాగంలో, తండ్రి గారిని ఇంటిపై గల ప్రాంగణంలో కలిసాను. వారు ఖుర్‌ఆన్ పారయణం చేస్తున్నారు. నా తల్లి నన్ను చూస్తూ ఓ నా ప్రియమైన కూతురా! నీవు ఇలా ఎలా వచ్చావు? అని అడిగింది. అందుకు నేను వారికి జరిగిన విషయాన్ని ఘటనను గూర్చి పూర్తిగా తెలిపాను. మరల ఇలా తెలిపారు. ఆ విషయం విన్న తరువాత నేను కంగారు పడినంతగా వారు కంగారు పడడం నాకు కనిపించలేదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా అన్నారు. పైగా నా తల్లి నాతో ఇలా అన్నారు. ఓ నా ప్రియమైన కుమార్తే! మనకు వ్యతిరేకముగా జరిగే ఈ విషయాలను గూర్చి నీవు ఏ మాత్రం కలత చెందకుము. ఎందుకనగా దేవుని ప్రమాణం! ఒక అందమైన మహిళ ఒక మహోన్నతుని భార్యగా ఉన్నప్పుడు వారికి అన్య శ్రీమతులు ఆ అందమైన భార్య పట్ల అసూయను కనబర్చక పోవడం, ఆ భార్యను గూర్చి చెడుగా మాట్లాడుకోక పోవడం అనేవి చాలా తక్కువ సందర్భాలలో జరుగుతుంటాయి. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. ఆ ఘటన నాపై ప్రభావం చూపినట్లుగా వారిపై అంతటి ప్రభావం చూపలేదు. అందుకు నేను నా తండ్రిగారికి కూడ ఈ విషయాన్ని గూర్చి తెలుసునా? అని అడిగాను. అందుకు మా తల్లి గారు అవును అని సమాధానం ఇచ్చారు. మరల హజ్రత్ ఆయిషా రజి ఇలా అన్నారు. నేను నా తల్లిని ఈ విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడ తెలుసా? అని అడిగాను. అందుకు వారు అవును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి కూడ తెలుసును అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా అన్నారు. ఈ విషయం తెలియగానే నా కన్నుల వెంట కన్నీరు కారసాగాయి. నేను ఏడ్చాను. హజ్రత్ అబూబకర్‌రజి నా ఏడుపును విన్నారు. ఆ సమయంలో వారు ఇంటి పై ప్రాంగణంలో ఖుర్‌ఆన్ కరీం పారయణం చేస్తున్నారు. వారు క్రిందికి వచ్చి నా తల్లితో ఏమైంది? అని అడిగారు. అందుకు వారు అబూబకర్ రజితో ప్రజలు మాట్లాడుకుంటున్న విషయం మన కూమార్తెకు తెలిసింది అని అన్నారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి గారి కన్నుల వెంట కూడ కన్నీరు కారసాగాయి. ఆ స్థితిలోనే ఇలా అన్నారు. ఓ నా ప్రియమైన కూమార్తే! నేను నీతో వాగ్దాన చేస్తున్నాను. నీవు నీ ఇంటికి తిరిగి వెళ్ళి వెళ్ళుము అని అన్నారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా అన్నారు. అందుకు నేను తిరిగి వెళ్ళిపోయాను. (సహి బుఖారి, కితాబు తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్నూర్ అధ్యాయపు విశ్లేషణ. బాబ్ ఇన్నల్లజీన యుహిబ్బున ........ కథనం సంఖ్య 4757)

ఇఫ్క్ ఘటనను ప్రస్తావించుతూ ఈ కుట్రకు పాల్పడిన వారిని గూర్చి మరియు హజ్రత్ అబూబకర్ రజి గారి కీర్తి ప్రతిష్ఠలను గూర్చి తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక చోట ఇలా ప్రసంగించారు. మనం ఆలోచించి చూడాలి. ఇలా కుట్రకు పాల్పడడం వలన ఎవరెవరికి మరియు దాంబికుల ఏ ఏ నాయకులకు ప్రయోజనం కల్గుతుందో ఆలోచించాలి. ఎవరి ఎవరి ద్వారా దాంబికులు తమ శత్రుత్వాన్ని బహిర్గతం చేయాలని చూశారో ఆలోచించాలి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు. హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా పై ఆరోపణలు చేసి ఏ ఇరువురిపై ప్రతీకారం తీర్చుకోవచ్చునో ఈ పన్నాగం ద్వారా మనం అంచనా వేసుకోవచ్చును. ఒకరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొకరు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హులు.

ఎందుకనగా హజ్రత్ ఆయిషా రజి ఒకరి భార్యకాగా, మరొకరికి కూమార్తే. వీరు ఇరువురికి కలంకం అంటగట్టినచో రాజకీయ పరంగా, వ్యవహారిక పరంగా, శత్రుత్వ పరంగా కొందరికి ప్రయోజనం చేకూరుతుంది. లేదా వారిపై ఆరోపణలు చేయడం వలన కొందరి ఆకాంక్షలు నెరవేరుతాయి. అంతేగాని హజ్రత్ ఆయిషా రజిపై ఆరోపణలు చేయడానికి మరెవరికి ఎలాంటి ఉద్దేశాలే లేవు. ఎక్కువలో ఎక్కువగా హజ్రత్ ఆయిషా రజి గారికి హుజూర్ (స) ఇతర భార్యలతో సమస్య ఉండవచ్చును. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి మరికొందరు భార్యలు కూడ ఉన్నారు. కావున వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో హజ్రత్ ఆయిషా రజి స్థాయిని తగ్గించుటకు మరియు తమ ఔనత్యాన్ని చాటుకోవడానికి ఇలాంటి వ్యవహారంలో పాలుపంచుకోవచ్చునని భావించవచ్చును. కాని చరిత్రను చూసినచో హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా గారి విషయంలో హుజూర్ (స) గారి ఇతర భార్యల ప్రమేయం ఏమిలేదని తెలుస్తుంది. స్వయముగా హజ్రత్ ఆయిషా రజిగారే తెల్పు విషయం ఏమిటనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భార్యలలో నేను హజ్రత్ జైనబ్ రజిను నాకు పోటిగా మరియు నాకు గిట్టని వ్యక్తిగా భావించేదానిని. వారు కాకుండే మరెవరిని కూడ నేను నా పోటిగా భావించేదానిని కాదు. మరల హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా తెలిపారు. కాని నాపై ఆరోపణలు చేయగానే అందరి కంటే ముందుగా నాపై చేయబడిన ఆరోపణలను ఖండించిన వారు ఎవరైన ఉన్నచో వారు హజ్రత్ జైనబ్ రజి గారే. కావున నేను వారి ఈ మేలును ఎన్నడు మర్చిపోలేను.

ఒకవేళ హజ్రత్ ఆయిషా రజితో ఎవరికైన శత్రుత్వం ఉన్నచో అది కేవలం హుజూర్ (స) గారి ఇతర భార్యలకే ఉండాలి. ఒకవేళ వారు కోరుకున్నచో ఈ ఆరోపణలలో వారు కూడ భాగస్వాములు అయ్యేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దృష్టిలో హజ్రద్ ఆయిషా రజిగారిని తక్కువ చేసి చూపేవారు. తమ గౌరవాన్ని పెంచుకునేవాను. కాని చరిత్రను చూసినచో ఈ వ్యవహారంలో వారి ప్రమేయం అనగా హుజూర్ (స) గారి ఇతర భార్యల ప్రమేయం ఏ మాత్రం లేదని అర్థం అవుతుంది. పైగా వారిలో ఎవరిని అడిగినా కూడ అందరు హజ్రత్ ఆయిషా రజిను గారిని పొగిడారు. ఈ క్రమంలోనే హుజూర్ (స) గారి మరొక భార్యను గూర్చి ఈ విధమైన ప్రస్తావన గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ వ్యవహారంను గూర్చి తమ మరొక శ్రీమతిని అడిగి తెలుసుకోగా, వారు హజ్రత్ ఆయిషా రజిలో మంచిన కాకుండా ఎలాంటి చెడును చూడలేదని సాక్ష్యాన్ని ఇచ్చారు. కావున ఒకవేళ ఎవరైన హజ్రత్ ఆయిషా రజి పట్ల పగతీర్చుకోదలచినచో వారు హుజూర్ (స) గారి ఇతర శ్రీమతులై ఉండే అవకాశం ఉండేది. కాని వారిలో ఏ ఒక్కరి ప్రమోయం కూడ ఈ వ్యవహారంలో లేదని అర్థమైపోతుంది.

అదే విధముగా చూసినచో ఏ పురుషుడు కూడ మహిళలతో అనవసరంగా శత్రుత్వాన్ని కొనితెచ్చుకోడు. కావున హజ్రత్ ఆయిషా రజిపై చేయబడిన ఆరోపణలకు ప్రధాన కారణం అయితే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై ఉన్నటు వంటి ఈర్ష్య వలన అయి ఉండాలి. లేదా హజ్రత్ అబూబకర్ రజిపై ఉన్నటు వంటి ఈర్ష్య వలన అయి ఉండాలి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించిన స్థాయిని ఆరోపణలు చేయువారు ఎన్నడు లాక్కొలేరు. ఆరోపణలుచేయు వారికి ఉన్నటువంటి భయం ఏమటినగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ వారికి తమ ఆకాంక్ష నెరవేరుచున్నట్లుగా కనిపించడం లేదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఎవరైన ఖలీఫాగా ఎన్నుకోబడుటకు అర్హులైనచో వారు కేవలం హజ్రత్ అబూబకర్ రజిగారే అని స్పష్టముగా గుర్తించారు.

అందుకే ఈ భయాన్ని గుర్తించిన వారు హజ్రత్ ఆయిషా రజిపై ఆరోపణలు చేశారు. త ద్వారా హజ్రత్ ఆయిషా రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో తక్కువగా ఉండాలని, దాని వలన ముసల్మానులలో హజ్రత్ అబూబకర్ రజికు ఉన్నటు వంటి గౌరవ మర్యాదలు కూడ పోవాలని, ముసల్మానులు వారి రజి పట్ల చెడు అభిప్రాయానికి గురై వారి మనస్సులో వారి రజికు ఉన్నటు వంటి స్థానాన్ని చేరుపుకోవాలని, అలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

హజ్రత్ అబూబకర్ రజికు ఖలీఫా అయ్యే అవకాశం చేజారిపోవాలని కుట్ర పన్నారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు. ఏ విధముగానైతే హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ కాలంలో పైఘామ్ వర్గానికి చెందిన వారు నాపై ఆరోపణలు చేసారో, నాకు తలవంపులు తెచ్చుటకు ప్రయత్నించారో అదే విధముగా వారు ప్రయత్నించారు. అందుకే అల్లాహ్ తాలా హజ్రత్ ఆయిషా రజిపై ఆరోపణలు చేయబడిన ఘటన తరువాత ఖిలాఫత్‌ను గూర్చిన ప్రస్తావనే చేశాడు.

హదీస్‌లలో ఎంతో స్పష్టముగా వచ్చు విషయమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఎవరికైన ప్రత్యేకమైన స్థానమున్నచో అది అబూబకర్ రజి గారికే స్థానమున్నదని అనుచరులు పరస్పరం చర్చించుకునేవారు.

మరల హదీస్‌లలో ఈ విధముగా కూడ గలదు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఒక వ్యక్తి వచ్చాడు. అతడు హుజూర్ (స)ను ఓ రసూలుల్లాహ్ (స)! మీరు నా ఫలాన అవసరాన్ని తీర్చండి అని అడిగాడు. అందుకు హుజూర్ (స) ఇప్పుడు కాదు తరువాత రమ్ము అని అన్నారు. ఆ వ్యక్తి పల్లెటూరి వాడు అయినందున అతనికి గౌరవ మర్యాదల విచక్షణ లేకుండెను. అందు వలన అతడు నిర్మొహమాటంగా ఇలా అన్నాడు. మీరు కూడ మానవులే. ఒకవేళ నేను వచ్చే సరికి మీరు మృతి చెందినచో నా పరిస్థితి ఏమిటి? అని అడిగాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నీవు వచ్చే సరికి నేను ఈ ప్రపంచంలో లేనిచో నీవు అబూబకర్ రజి వద్దకు వెళ్ళుము, వారు నీ అవసరాన్ని తీర్చుతారు అని అన్నారు. అదే విధముగా మరికొన్ని హదీస్‌లలో కూడ ఇలా ప్రస్తావన వచ్చింది. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హాతో ఇలా అన్నారు.

ఓ ఆయిషా రజి ! నా తరువాత అబూబకర్ పేరును ప్రస్తావించాలని నేను అనుకుంటున్నాను. కాని అల్లాహ్ మరియు విశ్వాసులు వారిని కాకుండా మరెవరిని ఇష్టపడరు అనే విషయం కూడ నాకు తెలుసు. అందుకే నేను ఏమి అనలేకపోతున్నాను. మొత్తానికి అనుచరులు కూడ సర్వసాధారణముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఎవరికైన ఉన్నత స్థానం ఉన్నచో అది అబూబకర్ రజి గారికే ఉన్నదని, హుజూర్ (స) తరువాత వారు రజి ఖలీఫాకు అర్హులు అని భావించేవారు.

మక్కా జీవితం ఎలాంటిదనగా ఆ సమయంలో అధికారం మరియు అవకాశం కోసం ఎదురు చూసే ప్రశ్నయే లేదు. కాని మదీనాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిన తరువాత ప్రభుత్వం ఏర్పడింది. కావున దాంబికుల మనస్సులో స్వభావికముగానే వచ్చిన ఆలోచన ఏమిటనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు రావడం వలన వారి ఎన్నో ఆకాంక్షలు మట్టిలో కలవ సాగాయి. అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఎప్పుడైతే తన అధికారం మరియు తన ఆకాంక్షలన్ని నీరుకారిపోతున్నాయని గ్రహించారో అప్పుడే అతనికి పట్టరాని కోపం వచ్చింది. కాని అతడు నామమాత్రముగా ముసల్మానులలో కలిసిపోయినా కూడ ఎల్లప్పుడు ఇస్లాంకు నష్టం చేకూర్చే పనులే చేసేవాడు. అందుకే అతడు ఇక ఏమి చేయలేనని గ్రహించి చివరికి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాతనైన తాను మదీనాకు రారాజును కావాలని మనస్సులో ఆకాంక్షను పెంచుకున్నాడు. కాని ముసల్మానులలో రాజరికం ప్రారంభం కాగానే మరియు ముసల్మానుల ఒక నూతన వ్యవస్థను చూడగానే వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను రకరకాల ప్రశ్నలు అడుగడం మొదలు పెట్టారు. ఉదా॥ ఇస్లామీయ ప్రభుత్వాలు ఏలా ఉంటాయి?. హుజూర్ (స) తరువాత ఇస్లాం యొక్క పరిస్థితులు ఎలా ఉంటాయి?. ఇందుకోసం ముసల్మానులు ఏమి చేయాలి?. వంటివి. అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఈ పరిస్థితిని చూడగానే అతనిలో భయం పట్టుకున్నది. ఇస్లామీయ ప్రభుత్వం ఎంత పటిష్టముగా ఏర్పడుచున్నదనగా అందులో ఇతనిలాంటి వారికి ఎలాంటి చోటు కనిపించడం లేదు. అందుకే అతడు ఆ విధానాలను అడ్డుకోవడానికి ప్రయత్నం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో అతడు ఆలోచించగా, అతనికి ఇస్లామీయ విధానాలపై నడుచుకొను వ్యక్తి ఎవరైన కనిపించుచున్నచో కేవలం అబూబకర్ రజి ఒక్కరే కనిపించసాగారు. అంతేగాకా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ముసల్మానుల దృష్టి వారి వైపు అనగా అబూబకర్ రజి వైపు వెళ్ళుతాయని గమనించాడు. వారే అందరి కంటే మహోన్నతులు అనే వాస్తవాన్ని కూడ అతడు గుర్తించాడు. అందుకే అతడు వారి రజికు తలవంపులు తీసుకరావాలని , ప్రజల దృష్టిలో హజ్రత్ అబూబకర్ రజి స్థాయిని పడగొట్టాలని నిర్ణయించుకున్నాడు. అంతేగాకా ఏకంగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో కూడ వారి స్థాయిని తగ్గించాలని చూశాడు. అతని ఈ దుర్బుద్ధి నెరవేరుటకు ఒక యుద్ధంలో హజ్రత్ ఆయిషా రజి వెనుక పడిపోవు ఘటన అవకాశాన్ని కల్పించింది. ఆ దుష్టుడు హజ్రత్ ఆయిషా రజిపై నిందను మోపాడు. ఈ ఘటనను ఖుర్‌ఆన్ కరీం సూచన ప్రాయంగా ప్రస్తావించగా, హదీస్‌లలో మాత్రం వివరణాత్మకముగా పేర్కొనడం జరిగింది.

అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌కు ఈ ఘటన ద్వారా కలిగే ప్రయోజనం ఏమిటనగా హజ్రత్ అబూబకర్ రజి ప్రజల దృష్టిలో లోకువైపోతారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వారి సంబంధాలు చెడిపోతాయి. వారు ఏర్పాటు చేస్తున్న వ్యవస్థలో పగులు వస్తాయి అని భావించసాగాడు. ఇస్లామీయ వ్యవస్థ స్థాపించడం అసాధ్యమని అతడు ఆలోచించసాగాడు. అలా కాదని అతడు భావించసాగాడు. ఆ వ్యవస్థ వలనే అతని ఆకాంక్షలన్నియు నీరుకారిపోవడం జరుగును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అధికారాన్ని చేజిక్కుంచు కోవాలని కేవలం అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఒక్కడే చూడడం లేదు. మరికొందరు కూడ ఈ జబ్బుకు గురై కలలు కనసాగారు. నిజానికి దాంబికులు తమకు మరణం త్వరగా రాదని భావిస్తుంటారు కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే వారు కాళ్ళు అరిగిపోయే వరకు తిరిగి తిరిగి చనిపోతారనే సత్యాన్ని గ్రహించలేక పోయారు. అందుకే అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అరబ్‌కు తానే రాజును అవుతానని కలలు కనసాగాడు. కాని ముసల్మానులు హజ్రత్ అబూబకర్ రజి మంచి తనాన్ని, ధార్మికతకు ముగ్ధులు కావడాన్ని అతడు చూస్తున్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించుటకు రాని సమయంలో హజ్రత్ అబూబకర్ రజిహుజూర్ (స)కు బదులుగా నమాజ్ చదువించుతున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏదేని ఫత్వా అడగాలనుకున్నప్పుడు అవకాశం లభించని సమయంలో ముసల్మానులు హజ్రత్ అబూబకర్ రజిను ఫత్వా అడిగేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత చక్రవర్తిని కావలనుకున్న అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఈ దృశ్యాలను చూసి కలత చెందసాగాడు. ఇందుకు తగిన పరిష్కారం కోసం మార్గాలు అన్వేషించసాగాడు. ఈ క్రమంలోనే అతడు ముసల్మానుల దృష్టిలో నుండి హజ్రత్ అబూబకర్ రజి గౌరవ మర్యాదలను తగ్గించాలని భావించి హజ్రత్ ఆయిషా రజిపై నిందను మోపాడు. హజ్రత్ ఆయిషా రజిపై నింద మోపడం వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజిను ద్వేషించాలని, హజ్రత్ ఆయిషా రజి పట్ల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఉన్నటువంటి ద్వేషం వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానుల దృష్టిలో హజ్రత్ అబూబకర్ రజి గౌరవ మర్యాదలు తగ్గిపోతాయని, ఫలితముగా తరువాత వారు రజి ఖలీఫగా ఎన్నుకోబడే అవకాశాలు చేజారిపోతాయని భావించాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ఈ విధముగా తెలిపాడు. ఇన్నల్లజీనా జాఅఉ బిల్ ఇఫ్‌కి ఉస్‌బతున్ మిన్‌కుం. అనగా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హాపై ఆరోపణలు చేయువారు మీలోనుండి ముసల్మానులుగా చెలామణి అవుతున్నటువంటి ఒక బృందం అని తెలిపాడు. మరల అల్లాహ్ తాలా ఇలా అన్నాడు. లా తహ్‌సబూహు షర్రన్ ల్లకుం బల్ హువ ఖైరున్ ల్లకుం. అనగా ఈ నింద ఏదో చెడు ప్రభావాన్ని చూపుతుందని మీరు భావించకండి. నిజానికి ఈ నింద కూడ మీ కోసం ప్రయోజనకారిగా, ప్రగతికి కారణంగా నిలుస్తుంది. ఈ క్రమంలోనే వారు రజి ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. వినండి ! ఇక మేము ఖిలాఫత్ కోసం కూడ కొన్ని విధివిధానాలను తెల్పుచున్నాము. ఈ దాంబికులు తమ సహాయ శక్తుల ప్రయత్నిస్తారనే విషయాన్ని కూడ మీకు తెల్పుచున్నాను. కాని వీరు విఫలమవుతారు. మేము తప్పకుండా ఖిలాఫతును స్థాపించి చూపుతాము. ఎందుకనగా ఖిలాఫత్ ప్రవక్తుత్వపు ఒక భాగమే. దైవ తేజస్సును కాపాడుటకు ఒక ఆధారంగా నిలుచును.

(ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 18, పుట451-455)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " ఇప్పుడు చూడండి! అన్నూర్ అధ్యాయం ప్రారంభం నుండి చివరి వరకు ఒకే అంశం ఏ విధముగా కొనసాగుతూ వచ్చిందో చూడండి. ముందుగా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా పై మోపబడిన ఆ నిందను గూర్చి ప్రస్తావించడం జరిగింది. నిజానికి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హును అవమానించడమే లక్ష్యముగా మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్న సంబంధాలు కూడ చెడిపోవాలని, తద్వారా ముసల్మానులలో కూడ అబూబకర్ రజి గౌరవ మర్యాదలు తగ్గిపోవాలని, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత వారు రజి ఖలీఫగా ఎన్నుకోబడకూడదు అని హజ్రత్ ఆయిషా రజిపై నిందను మోపారు. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత

ముసల్మానుల చూపు హ్రజత్ అబూబకర్ రజి వైపు వెళ్ళుతుంది అనే విషయాన్ని అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ గుర్తించాడు. కావున ఒకవేళ అబూబకర్ రజి ద్వారా ఖిలాఫత్ వ్యవస్థ ఒక్కసారి స్థిరపడినచో అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ రాజరికపు కల ఎన్నడు పూర్తికాదు. అందుకే అల్లాహ్ తాలా ఈ విషయాన్ని ప్రస్తావించిన వెంటనే ఖిలాఫతును గూర్చి ప్రస్తావించాడు. అంతేగాకా ఖిలాఫత్ రాజరికం కాదని కూడ తెలిపాడు. ఖిలాఫతు దేవుని తేజస్సును స్థిరపర్చుటకు ఒక అధారం. అందుకే దీని స్థాపన బాధ్యతను అల్లాహ్ తాలాయే తీసుకున్నాడు. ఆ వ్యవస్థ వ్యర్థమవడం అంటే ప్రవక్తుత్వ తేజస్సు, దైవ ఏకత్వపు తేజస్సును వ్యర్థం చేసుకోవడమే. కావున అతడే ఈ తెజస్సును తప్పకుండా స్థిరపర్చుతాడు. ప్రవక్తుత్వం తరువాత రాజరికం ఎన్నడు స్థాపించబడదు. ఎవరిని కోరుకుంటాడో వారిని ఖలీఫాగా చేస్తాడు. పైగా ముసల్మానులలో ఒక్కరిని కాకుండా అనేకులను ఖలీఫాగా నియమించి తేజస్సు కాలమును చాలా పొడిగిస్తానని అల్లాహ్ వాగ్దానం చేస్తున్నాడు. ఈ అంశం ఎలా ఉన్నదనగా, హ్రజత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా తెలిపేవారు. ఖిలాఫత్ కేసరి దుకాణంలోని సోడా వాటర్ కాదు. ఎవరు పడితే వారు త్రాగడానికి. అదే విధముగా అల్లాహ్ తాలా మరల ఇలా తెలిపాడు. మీరు నిందలు మోపదలచినచో నిస్సంకోంచంగా మోపండి. కాని మీరు ఖిలాఫత్‌ను అంతం చేయలేరు, అబూబకర్ రజిను ఖలీఫాగా కాకుండా అడ్డుకోలేరు. ఎంతుకనగా ఖిలాఫత్ ఒక తేజస్సు, ఆ అది అల్లాహ్‌తేజస్సును బహిర్గతం చేయు ఒక ఆధారం. అట్టి తేజస్సును మానవుడు తన పన్నాగాల ద్వారా ఏ విధముగా అంతం చేయగలడు.

మరల తెల్పుచున్నాడు. అదే విధముగా ఖిలాఫత్‌కు చెందిన ఈ తేజస్సు మరికొందరి ఇళ్ళలో కూడ ఉన్నది. ఏ మానవుడు కూడ తన ప్రయత్నాల ద్వారా తన ఎత్తుగడల ద్వారా ఆ తేజస్సు బహిర్గతం కాకుండా అడ్డుకోలేరు. ”

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 18, పుట 457)

మొత్తానికి ఇది ఖిలాఫత్‌కు చెందిన అంశం. ఈ అంశంపై వారు రజి ఒక ప్రసంగాన్ని ఇచ్చారు. (అర్థమవుతుంది) ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో హ్రజత్ అబూబకర్ రజికు ఒక ప్రత్యేక స్థానం ఉన్నది. ఆ తరువాత అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలున్నాయని కూడ అర్థమవుతుంది. దీని ద్వారా కూడ ప్రవక్తుత్వం తరువాత వెంటనే ఖిలాఫత్ పరంపర కొనసాగుతుందని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి ప్రకారమే ఆ పరంపర ప్రారంభమైనది. ఆ తరువాత ఒకవేళ రాజరీకం వచ్చినచో అది వేరు విషయం. మొత్తానికి అల్లాహ్ తాలా వాగ్దానం మేరకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఆ వ్యవస్థ (నేడు ) మరల స్థిరపడింది.

ఇకపోతే హ్రజత్ అబూబకర్ రజి గారి విధేయత మరియు వ్యవహార శైలిని గూర్చి ఈ విధముగా గలదు. హ్రజత్ సయీద్ బిన్ ముసయ్యబ్ రజి ఇలా తెలిపారు. ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొంత మంది అనుచరుల తో కలిసి ఒక సమావేశంలో కూర్చున్నారు. ఒక వ్యక్తి హ్రజత్ అబూబకర్ రజితో గొడవ పడ్డాడు. వారు రజికు బాధను కల్గించారు. అయినా కూడ హ్రజత్ అబూబకర్ రజి మౌనంగానే ఉండిపోయాడు. అతడు రెండవసారి కూడ బాధను కల్గించాడు. అప్పుడు కూడ హ్రజత్ అబూబకర్ రజి మౌనంగానే ఉన్నారు. అతడు మూడవ సారి బాధించాడు. హ్రజత్ అబూబకర్ రజి ప్రతీకారం తీర్చుకున్నారు. హ్రజత్ అబూబకర్ రజి ప్రతీకారం తీర్చుకోవడంతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి లేచి వెళ్ళిపోయారు. హ్రజత్ అబూబకర్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు నా పట్ల కోపంగా ఉన్నారా?. అందుకు రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఆకాశం నుండి ఒక దైవదూత వచ్చాడు. అతడి మాటను వ్యతిరేకించి నీ పక్షంలో మాట్లాడుతున్నాడు. కానీ నీవు ప్రతీకారం తీర్చుకోవడం తో అక్కడికి షైతాన్ వచ్చాడు. షైతాన్ వచ్చిన చోటులో ఆ సమావేశంలో నేను కూర్చోను అని సమాధానం ఇచ్చారు.

(సునన్ అబూ దావూద్, కితాబుల్ అదబ్, బాబ్ ఫిల్ ఇన్‌తసార్, హదీస్ సంఖ్య 4896)

మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఓ అబూబకర్! మూడు విషయాలు సత్యం. ఏ వ్యక్తికైన ఏదేని వస్తువుతో బాధించినచో బాధించబడిన వ్యక్తి దేవుని ప్రీతి దౌర్జన్యుడిని క్షమించినచో అల్లాహ్ తాలా తన సహాయ సహకారాల ద్వారా బాధితుని గౌరవనీయుడిగా చేయును. ఏ వ్యక్తి అయినా బంధుత్వపు ప్రేమాభిమానాలను నిలుపుకొనుటకు బహుమానాల ద్వారములను తెరిచినచో అల్లాహ్ తాలా వాటి ద్వారా కూడ అతని సంపదలో వృద్ధిని కల్గించును. మూడవ విషయ మేమనగా ఎవరైన తమ సంపదను వృద్ధి చేసుకొనుటకు ఏ యాచకునికైన సహాయం చేయుటకు ద్వారలు తెరిచినచో అల్లాహ్ తాలా అతని తక్కువ సంపదను పెంచును.

(మజ్మఅ జ్జవాయిద్, సంపుటి 8, పుట 247, కితాబుల్ బిర్రు వ స్సలాతు, హదీస్ 13698 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001)

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హ్రజత్ అబూబకర్ రజి విశిష్టతలను గూర్చి తెల్పుచు ఇలా వ్రాసారు:. “ వారు రజియల్లాహ్ తాలా అన్‌హు దైవజ్ఞానం కల్గిన దైవజనుడు. ఎంతో కోమల స్వభావం, చాలా దయా గుణం కలవారు. వినయం, విధేయతలతో జీవితాన్ని జీవించేవారు. చాలా ఎక్కువగా క్షమించే క్షమాగుణ ప్రపూర్ణతకు నిలువెత్తు నిదర్శనం. వారు రజి తమ నొదుటి తేజస్సుతో గుర్తించబడేవారు. వారు రజి హ్రజత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు తో చాలా గాఢమైన అనుబంధమును కల్గినవారు. వారి రజి ఆత్మ అత్యున్నత మహోన్నతులైన సల్లల్లాహు అలైహి వసల్లం ఆత్మతో ముడిపడి యున్నది. ఏ తేజస్సు అయితే తమ నాయకుని మరియు అనుసరయోగ్యున్ని కప్పిపుచ్చినచో ఆ తేజస్సుయే వారు రజిను కూడ కప్పివేసింది. వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తేజస్సు నీడ మరియు హుజూర్ (స) వైభవోపేతమైన అనుగ్రహపు నీడలో దాగి ఉన్నారు. ఖుర్‌ఆన్ పరిజ్ఞానం, ప్రవక్తల నాయకులు, మానవజాతికే తలమానికమైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమలో వారు రజి అందరి కంటే ప్రత్యేకులు. వారి రజిపై పరలోక జీవితం మరియు దైవ గొప్పతలు బహిర్గతం అయ్యాయి. ఫలితముగా ప్రపంచ అనుబంధాలన్నింటిని వారు వదులుకున్నారు. మానవ అనుబంధాలను ప్రక్కనపెట్టి తమను తాము తమ ప్రియమైన నాయకుని రూపానికి ప్రతి రూపంగా నిలిచారు. ఏకశ్వరుడైన అల్లాహ్ కోసం తమ ఆకాంక్షాలన్నింటిని వదిలి వేశారు. శారీరక పరమైన అన్ని మలినాలనుండి తమ మనస్సును పవిత్రం చేసుకున్నారు. స్వచ్ఛమైన దైవభక్తుడిగా పరివర్తనం చెందారు. సకల లోకాల సంరక్షకుని ప్రీతిలో లీనమైపోయారు. స్వచ్ఛమైన దైవాభిమానం వారి రజి నరనరాలలో, మనస్సులో శరీరపు అణువణువులో చాలా లోతుగా స్థిరపడి పోయింది. వారి రజి మాటలలో చేతలలో కూర్చున్నపుడు, నిలబడినప్పుడు వారి తేజస్సులు బహిర్గతం అయ్యేవి. వారు రజి సత్యవంతులు అనే పేరుతో పిలువబడేవారు. వారికి ఎంతో ఉత్సాహవంతమైన నూతనమైన నిగూఢ విజ్ఞానంను అందించేవారిలోనే ఉత్తముడైన ఆ అల్లాహ్ సన్నిధి నుండి వారికి అనుగ్రహించబడేది. సత్యత వారిరజి గారి ఒక ప్రత్యేకత, స్వాభావిక లక్షణం. ఆ సత్యత యొక్క చిహ్నాలు తేజస్సులు వారిలో ఉన్నాయి. వారి ప్రతి మాటలో ప్రతి పనిలో, కదలికలో, మౌనంలో భావాలలో, మనస్సులో బహిర్గతమయ్యాయి. వారు రజి భూమ్యాకాశములకు పోషకుడి తరుపున అనుగ్రహించబడిన వర్గంలో పరిగణింపబడ్డారు.

వారు ప్రవక్తుత్వ గ్రంథానికి ఒక ప్రతిరూపమైన ప్రతిగా నిలిచారు. మరియు వారి ప్రత్యేకతల భాగాలు మరియు ధైర్యవంతులైన ఇమాం. ప్రవక్తల అదృష్టం కల్గిన వారిలో ఒకరు.

మరల వారు రజి ఇలా తెలిపారు. “ మీరు నా ప్రమాణాన్ని పొగడ్తగా భావించకుము. దానిని మృదు వ్యవహారంగా, చూసి చూడనట్లుగా వదిలివేయునట్లుగా చూడకుము. దానిని అభిమానపు చెలిమ నుండి వెలువడినదిగా చూడకుము. ఇది వాస్తవం. ఇది దైవ సన్నిధి నుండి నాపై బహిర్గతమైనది.

హుజూర్ (అ) హ్రజత్ అబూబకర్ రజి గారి స్థాయిని గూర్చి, వారి ప్రత్యేకతలను గూర్చి, వారి విధానాలగూర్చి పొగిడిన పొగడ్తలన్నియు వీటన్నింటిని అల్లాహ్ తాలా ప్రత్యక్షముగా నాపై బహిర్గతం చేసినవి అని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపారు.

మరల వారు (అ) ఇలా తెలిపారు. “వారు రజియల్లాహ్ అన్‌హు గారు అల్లాహ్‌పై పూర్తి నమ్మకాన్ని కల్గియుండేవారు. అదే విధముగా సాధనాల వైపు తక్కువగా చూసేవారు. అన్ని విధానాలలో వారు మన ప్రియతమ రసూలు మరియు నాయకులు సల్లల్లాహు అలైహి వసల్లం గారికి ఒక ప్రతిచాయగా నిలిచారు. వారి రజి కి హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒక అనుబంధం ఉ ఒండేది. ఈ కారణం చేతనే వారికి హుజూర్ గారి అనుగ్రహం నుండి క్షణంలోనే చాలా లభించాయి. ఇతరులకు చాలా కాలం వరకు గాని యుగాలలో గాని లభించలేదు.

(సిర్రుల్ ఖిలాఫా ఉర్దూ ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా పుట 101-103)

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి 14 మంది సన్నిహితులలో పరిగణించబడేవారు.

ఈ అంశంను గూర్చి కూడ ప్రస్తావన గలదు. హ్రజత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి గారు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా

తెలిపారు. నిశ్చయముగా ప్రతి ప్రవక్తకు 7 గురు పర్యవేక్షకులను అనుగ్రహించడం జరిగింది. లేదా సన్నిహితులను అనుగ్రహించడం జరిగింది. బహుశా సన్నిహితులు అని ఉండవచ్చును. నాకు 14 మందిని ఇవ్వడం జరిగింది. అందుకు మేము వారు ఎవరు? అని అడిగాము. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. నా ఇద్దరు కుమారులు, హజ్రత్ జాఅఫర్ రజి, హజ్రత్ హంజా రజి, హజ్రత్ అబూబకర్ రజి, అనగా హజ్రత్ అలీ రజి వారి కుమారులు, హజ్రత్ జాఫర్ రజి, హజ్రత్ హంజా రజి, హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ముసఅబ్ బిన్ ఉమైర్ రజి హజ్రత్ బిలాల్ రజి, హజ్రత్ సల్మాన్ రజి, హజ్రత్ అమ్మార్ రజి, హజ్రత్ మిఖ్దాద్ రజి, హజ్రత్ హుజైఫా రజి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజి.

(సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాఖిబుల్ హసన్ వల్ హుస్సైన్, హదీస్ సంఖ్య 3785)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిను హజ్ యాత్రికులకు అమీర్‌గా నియమించారు. ఈ అంశంను గూర్చి ఇలా గలదు. హిజ్రి 9వ సంవత్సరం ఆం హజ్రత్ సల్లల్లాహుఅలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిను హజ్ యాత్రికులకు అమీర్‌గా నియమించి మక్కా కు పంపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలోనే హజ్ చేయాలని నిశ్చయించుకున్నారు. కాని హుజూర్ (స) తో అన్యారాధులు ఇతరులతో కలిసి హజ్ చేయుటకు వస్తారని, విగ్రహారధనకు చెందిన పదాలు పలుకుతారని, కాన ఖాబ చుట్టు నగ్నముగా ప్రదక్షణలు చేస్తారని తెలిపారు. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సంవత్సరం హజ్ చేయు ఉద్దేశంను వదులుకున్నారు. అందువలన హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిను హజ్‌యాత్రికులకు అమీర్‌గా సాగనంపారు. (అర్రోజ్ అల్ అనఫ్, సంపుటి 4, పుట 318, హజ్ అబూబకర్ బిన్నాసి హిజ్రి 9వ సంవత్సరం. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ఉమ్దతుల్ ఖారి, షరఅ సహి బుఖారి, సంపుటి 9, పుట 384, హదీస్ 1622, కితాబుల్ హజ్, బాబ్ లా యతూఫు బిల్ బైయిత అర్యాన్, ప్రచురణ దారుల్ అహ్‌యా అత్తారసు 2003)

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి మూడు వందల మంది అనుచరులతో కలిసి మదీనా నుండి బయలు దేరినారు. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో 20 ఖుర్బాని జంతువులను సాగనంపారు. వాటి మెడలో స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వహస్తాలతో ఖుర్బాని గుర్తుగా కడియాలను తొడిగించి, గుర్తులు పెట్టారు. హజ్రత్ అబూబకర్ రజి స్వయముగా వారు కూడ తమ వైపు నుండి 5 ఖుర్బాని జంతువులను తీసుకొని వెళ్ళారు. ( సీరతుల్ హల్బియతు సంపుటి 3, పుట 295, బాబ్ సరాయ వ బఅసహు సల్లల్లాహు అలైహి వసల్లం సరియ ఉసామా బిన్ జైద్ బిన్ హారిస రజి ఇలా అబ్‌ని దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్)

కథనములో ఇలా గలదు. హజ్రత్ అలీ రజి తౌబఅ అధ్యాయం యొక్క ప్రారంభ సూక్తులను ఆ హజ్ సందర్భములో ప్రకటించారు. అందుకు తగిన వివరాలు హజ్రత్ అలీ రజి గారి ప్రస్తావనలో తెలిపాను. అదే విధముగా హజ్రత్ అబూబకర్ రజి గారి ప్రస్తావనలో భాగంగా ప్రారంభంలోనే ఒక సారి జుమాలో వివరించాను. మొత్తానికి ఇక్కడ కూడ కొద్దిగా సంక్షిప్తముగా తెల్పుచున్నాను. బరఅత్ అధ్యాయం అనగా తౌబఅ అధ్యాయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అవతరించిన సమయంలో హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజిను హజ్ యాత్రికులకు అమీర్‌గా సాగనంపారు. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఇలా విన్నవించుకోవడం జరిగింది. ఓ రసూలుల్లాహ్ (స) ఒకవేళ మీరు ఈ అధ్యాయమును హజ్రత్ అబూబకర్ రజి కు పంపినచో వారు అక్కడ ఈ సూక్తులను చదివి వినిపిస్తారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్ల ఇలా అన్నారు. మా కుటుంబ సభ్యులలో ఒకరు తప్ప మరెవరు కూడ ఈ బాధ్యతను నా వైపు నుండి సరిగ్గా నెరవేర్చలేరు అని అన్నారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజిను పిలిపించారు. ఆపై వారితో ఇలా అన్నారు. తౌబఅ అధ్యాయం ప్రారంబపు సూక్తులను తీసుకవెళ్ళి ఖుర్బాని రోజున ప్రజలు మనా ప్రాంతంలో ఏకమయ్యినప్పుడు అందరి ముందు ప్రకటించమని తెలిపారు. అనగా స్వర్గంలో ఏ అవిశ్వాసుడు ప్రవేశించలేడు. ఈ సంవత్సరం తరువాత ఏ అన్యారాధునికి హజ్ చేయు అనుమతి లేదు. ఎవరు కూడ నగ్నంగా బైతుల్లాహ్ చుట్టూ ప్రదక్షణలు చేయకూడదు. ఆం ఎవరికైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదైన వాగ్దానం చేసినచో దాని కాలం ముగిసేంత వరకు వారికి అవకాశం ఇవ్వబడును.

హజ్రత్ అలీ రజి ఈ ఆదేశాలను తీసుకొని బయలు దేరినారు. మార్గ మధ్యంలోనే హజ్రత్ అబూబకర్ రజిను కలిసారు. హజ్రత్ అబూబకర్ రజిను హజ్రత్ అలీ రజి మార్గ మధ్యలో కలుసుకోగా లేదా చూడగా హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ అలీ రజితో మిమ్ములను అమీర్‌గా నియమించారా? లేక మీరు మా ఆధ్వర్యంలో కొనసాగుతారా? అని అడిగారు. అందుకు హజ్రత్ అలీ రజి మీ ఆధ్వర్యంలోనే అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ఇరువురు కలిసి ముందుకు ప్రయాణం కొనసాగించారు. మీ ఆధ్వర్యంలోనే కొనసాగుతాను. కాని ఈ సూక్తులను మాత్రం నేనే చదివి వినిపిస్తాను. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి ప్రజల హజ్ వ్యవహారల పర్యవేక్షణలను పరిశీలించసాగారు. ఈ సంవత్సరం కూడ అరబ్‌లు మూర్ఖత్వపు కాలంలో వారు హజ్ కోసం వచ్చినప్పుడు బస చేసిన ప్రాంతాలలోనే బస చేశారు. ఖుర్బాని రోజు రాగానే హజ్రత్ అలీ రజి నిలబడ్డారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విధముగానే ప్రజలలో ఆయా విషయాలను చదివి వినిపించారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ వివరణలను గతంలో కూడ ప్రస్తావించాను. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, హజ్ అబూబకర్ బిన్నాసి హిజ్రి 9వ సంవత్సరం, వ ఇఖ్తిసాసు న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం అలీ బిన్ అబూ తాలిబ్.... పుట 832, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2001)

హజ్రత్ అబూబకర్ రజి గారి ప్రస్తావన ఇన్షా అల్లాహ్ ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించెదను. మొదటి ప్రస్తావన గౌ॥ ముహమ్మద్ దావూద్ జఫర్ గారిది. వీరు చౌద్రీ ముహమ్మద్ యూసుఫ్ గారి కుమారులు. మురబ్బి సిల్‌సిలా. ఇక్కడ యుకేలో రఖీం ప్రెస్‌లో పని చేసేవారు. 16 నవంబర్ న వారు మృతి చెందారు. వారి వయస్సు 48 సంవత్సరాలు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి జనాజ ప్రత్యక్ష జనాజ ఇన్షా అల్లాహ్ నమాజ్‌ల తరువాత జనాజ నమాజ్ చదువించెదను.

1998లో వీరు జామిఅ అహ్మదియ్య రబ్వాలో షాహిద్ డిగ్రిని పూర్తి చేశారు. ఆ తరువాత మురబ్బి సిల్‌సిలగా వివిధ ప్రాంతాలలో పని చేశారు. ఆ తరువాత 2001లో ఇంగ్లాండ్‌కు వచ్చారు. ఇక్కడి రఖీం ప్రెస్‌లో ఇస్లామాబాద్‌లో వీరు నియమితులైనారు. ఎంతో ఉత్సాహంగా సేవలందించేవారు. ఖిలాఫత్‌తో చాలా గాఢమైన అనుబంధం ఉండేది. ఇస్లామాబాద్‌లో నివాసం ఉంటున్న సమయంలో ఇస్లామా బాద్ జమాఅత్ సదర్‌గా కూడ కొనసాగారు. ఉమ్రా చేయు భాగ్యాన్ని కూడ పొందారు. మృతుడు వసియ్యత్ కూడ చేశారు. వీరి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులతో పాటు వారి శ్రీమతి, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తే ఉన్నారు.

వీరి తండ్రిగారైన చౌద్రి యూసూఫ్ గారు ఇలా తెలిపారు. దావూద్‌ను నేను మురబ్బి కావాలని సూచించినప్పుడు అతడు నా ఆకాంక్షను నెరవేర్చినాడు. కొందరు అతనితో మురబ్బి అయ్యేబదులు ప్రాపంచిక విద్యను అభ్యసించుటకు ప్రయత్నించినచో చాలా మంచి ఉద్యోగం లభిస్తుంది. మీ కుటుంబ ఆర్థిక స్థితి గతులు కూడ మెరుగుపడుతాయి అని చెప్పారు. కాని దావూద్ అలాంటి సలహాలను పట్టించుకోలేదు. జామిఅ నుండి షాహిద్ మురబ్బిగా వచ్చిన నాటి నుండి మరణించు వరకు సంపూర్ణ విధేయతతో తమ జీవిత అంకిత భావాన్ని నెరవేర్చినారు. ఎంతో విధేయతగల కుమారుడు. వారి తండ్రి ఇలా అన్నారు. నా ప్రతి మాటను వినేవాడు. ఎన్నడు తిరస్కరించలేదు. ఎల్లప్పుడు నాకు సుఖాన్ని అందించుటకు ప్రయత్నించేవాడు. ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికి ఎన్నడు కూడ తన జీవిత అంకితమును వదిలి వేయాలని చూడలేదు. జామిఅ అహ్మదియ్యలో విద్యను అభ్యసించుతున్న సమయంలో కూడ ఆర్థిక సమస్యల వలన సైకిల్‌కు పంచర్ అయినా కూడ పంచర్ అతికించు కోవడానికి డబ్బులు లేకపోవడంతో ఇంటి నుండి సైకిల్‌లో గాలి నింపుకొని జామిఅకు వెళ్ళేవాడు, మరల జామిఅలో గాలి నింపుకొని ఇంటికి వచ్చేవాడు. ఎన్నడు కూడ ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. ఖలీఫా గారి పట్ల ఎల్లప్పుడు విధేయతను చూపేవాడు. ఆకాంక్షను అర్థం చేసుకొను మురబ్బిగా ఉండేవాడు.

వారి శ్రీమతి ముబారక గారు ఇలా తెలిపారు. 22 సంవత్సరాలు మా వైవాహిక జీవితం కొనసాగింది. చాలా సున్నిత మనస్తత్వం గలవారిగా, శ్రమ జీవిగా, అల్లాహ్ తాలాపై అమితమైన నమ్మకాన్ని కల్గిన వారిగా, ప్రతి ఒక్కరికి నిస్వార్థమైన సేవచేయువారిగా ఉండేవారు. జీవితంలో చాలా సందర్భాలు ఎదురైనాయి. కొన్ని పనులు బాహ్యాముగా అసాధ్యమైనప్పుడు ఇప్పుడు ఎలా? అని నేను ప్రశ్నించేదానిని. అందుకు వారు అల్లాహ్ పై నమ్మకాన్ని పెంచుకో అన్ని అవి చక్కదిద్దుకుంటాయి అని అనేవారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అలాగే చక్క దిద్దుకునేవి. మంచి మనషులుగా మారాలని పిల్లలకు ఎల్లప్పుడు చెప్పేవారు.

ఎన్నడు కూడ ఎవరికి సమస్యగా మారకూడదని తెలిపేవారు. మరల ఇలా అన్నారు. పిల్లలను కూర్చోబెట్టుకొని ఎప్పుడు ఈ విషయాలను గూర్చి చర్చించేవాడు. అనగా ఈ రోజు నేను ఈ స్థితిలో ఉండడానికి గల కారణం ఖిలాఫత్‌తో ఉన్న అనుబంధం వలన మరియు జమాఅతు తో ముడి పడి ఉండడం వలన అని అనేవారు. నేను నా జీవిత అంకిత స్ఫూర్తిని సరైన విధముగా నెరవేర్చు భాగ్యాన్ని అల్లాహ్ తాలా నాకు అనుగ్రహించుగాకా! అని దుఆ చేసేవారు. ఎల్లప్పుడు వారు ఇలాగే కోరుకునేవారు. వారి కుమార్తె దర్మాన గారు ఇలా అన్నారు. వారు ఎల్లప్పుడు మాతో ఒకే మాటను తీసుకునేవారు. మేము ఒక మంచి అహ్మదియ్య ముసల్మానులుగా మారాలని. మా చుట్టు ప్రక్కల ఉన్న ప్రజల మంచి చెడులను చూడాలని ఎన్నడుకూడ ఎవరికి మన వలన ఎలాంటి బాధ కలుగకుండా చూసుకోవాలని కోరేవారు.

వారి పెద్ద కుమారుడు రూహాన్ ఇలా వ్రాసాడు. మా తండ్రి గారికి మా ఆధ్యాత్మిక శిక్షణ పట్ల చాలా చింతన ఉండేది. మేముఎప్పుడైన ఏదైన ప్రశ్నను అడిగినచో వారు ఒక మురబ్బి అయినందున ఖుర్‌ఆన్ బోధనల ఆధారముగా మరియు ధార్మిక లక్ష్యాన్ని దృష్టియందుచుకొని మాకు సమాధానం ఇచ్చేవారు. చిన్న కుమారుడు ఫవాద్‌కు 15 సంవత్సరాలు. వారు ఇలా అన్నారు. తండ్రిగారు క్యాన్సర్‌కు గురైనారు. చివరి రోజులలో వారి చాలా తీవ్రతకు గురైనారు. చివరి రోజులలో నాతో ఇలా అన్నారు. మీరు ఒక అందమైన జీవితాన్ని జీవిస్తుండగా చూడాలని భావించాను. భావించాను. కాని నా అల్లాహ్ ఆకాంక్ష వేరుగా ఉన్నది. నేను అతని ప్రీతిపై సంతృప్తితో ఉన్నాను. మొత్తానికి వారి పిల్లలకు ఎల్లప్పుడు మంచినే చెప్పేవారు. జమాఅత్‌లో ముడివేశారు. ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచుకొమ్మని నచ్చజెప్పేవారు. అల్లాహ్ తాలా వారి హితబోధనలపై వారి సంతానానికి నడుచు భాగ్యాన్ని కల్పించు గాకా! వారి కోసం వారి తండ్రి గారి దుఆలను స్వీకరించుగాకా!.

ఒక ఈ విషయాలకు వచ్చినచో వారికి తెలిసినవారు, తోటి మురబ్బిలు సర్వసాధారణముగా వ్రాసారు. వారు చిరునవ్వు ముఖము కలవారు. సమావేశాలను నిర్వహించేవారు, మనస్సును ఆకర్షించుకునేవారు, ప్రతి ఒక్కరి ప్రీతిని పొందువారు. వారు తమ కంప్యూటర్ మరియు ఆర్ట్ పనిలో నేర్పును సాధించారు. మురబ్బి అయినా కూడ టెక్నికల్ పనులలో ఆసక్తి ఉండేది. ఎడిటింగ్ వంటివి కూడ చాలా బాగా చేసేవారు. రఖీం ప్రెస్‌లో వారు చాలా మంచి సేవలను అందించారు. వారి పనితనాన్ని బాగా ఉపయోగించే అవకాశాన్ని వారు అన్వేషించేవారు. జమాఅత్ సేవలను ఎల్లప్పుడు అల్లాహ్ అనుగ్రహంగా మరియు తన భాగ్యముగా భావించేవారు.

వారి ఒక మిత్రుడు ఇలా వ్రాసారు ఇతరులకు ఎవరికి తెలియకుండా సహాయం చేసేవారు. ఎవరికి తెలియకుండా ఆపదలో ఉన్న బంధువు మిత్రువులకు ఆర్థిక సహాయం చేసేవారు. అల్లాహ్ తాలా వారిని క్షమించుగాకా!, వారిని కరుణించు గాకా! వారి సంతానానికి సహనంను, ఓర్పును ప్రసాదించుగాకా!, వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును వారి పిల్లలకు అందించు గాకా!.

ఇప్పుడు నేను పరోక్ష జనాజలను గూర్చిన ప్రస్తావన చేయుదును. మొదటి ప్రస్తావన రుఖియా షమీమ్ బుష్రా గారిది. వీరు శ్రీ॥శ॥కరం ఇలాహీ జఫర్ మాజి ముబల్లిఘ్ స్పేయిన్ గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

వీరు 1932లో ఖాదియాన్‌లో జన్మించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వీరికి స్పేయిన్ సదర్ లజ్నాగా కూడ సేవలందించు భాగ్యము లభించినది. వీరికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తేలు. వారి మనుమడు అతావుల్ మున్ఇం తారీఖ్ వాఖిఫే నౌ మరియు వాఖిఫే జిందగి కూడ. సెంట్రల్ స్పేయిన్ డెస్క్‌కు ఇంచార్జ్. ఒక మనుమరాలు కూడ మురబ్బి సిల్‌సిలాతో వివాహం జరిగింది. ఇద్దరు కుమారులు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ పని చేస్తుంటారు. వీరి పెద్ద కుమారుడు నాయిబ్ అమీర్ గా కూడ కొనసాగుచున్నారు. రఖియా సాహెబా గారి తాతా గారు మౌల్వీ ఫఖరొద్దీన్ మరియు బాపమ్మ సాహెబ్ బీబీ గార్లు జన్మతా: భేహ్‌రకు చెందినవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో బైఅత్ చేసి ఖాదియాన్‌కు వచ్చారు. వీరి తల్లిగారి తండ్రి భాయి అబ్దుర్రహ్మాన్ గారు ఉన్నారు. వీరు అజ్మీర్‌కు చెందినవారు. ప్రారంభంలో వీరు సిక్కుధర్మానికి చెందినవారు. ఆ తరువాత వీరు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేతిపై బైఅత్ చేయు భాగ్యాన్ని పొందారు. వీరు బైఅత్ చేసిన తరువాత చదువుకోవడం కోసం ఖాదియాన్‌కు వచ్చారు. అందుకే వీరి తల్లి వైపు నుండి తండ్రి వైపు నుండి కుటుంబాలు అనుచర కుటుంబాలకు చెందినవారు.

రుఖియా భేగం సాహెబా గారిని గూర్చి వారి కుమారుడు ఇలా వ్రాసారు: వీరికి దావతుల్ అమీర్‌తో చాలా ఆసక్తి ఉండేది. ఎన్నో సార్లు వీరు ఆ పుస్తకాన్ని చదివారు. ఇలా తెలిపేవారు. ఈ పుస్తకాన్ని చదవడం వలన నా మనస్సులో కదలాడు చున్న అనేక ప్రశ్నలకు సమాధానాలు దొరికాయి. 12 సంవత్సరాల వయస్సు నుండియే నమాజ్ కోసం మనస్సు తప్పించిపోయేది. అల్లాహ్ తాలాతో తనను విశ్వాసపు మార్గాలలో, సన్మార్గములో నడిపించుమని దుఆలు చేసేవారు. పరదా పట్ల చాలా శ్రద్ధను చూపేవారు. ఈ విషయంలో వీరు ఇతర మహిళలకు ఆదర్శముగా నిలిచేవారు. రోగులు మరియు నిస్సహాయుల పట్ల సానుభూతిని చూపించేవారు. సాధ్యమైన మేరకు వారికి ఆర్థిక సహాయం చేసేవారు.

ప్రారంభ కాలంలో మౌలాన సాహెబ్ గారితో స్పేయిన్‌కు వచ్చినప్పుడు స్పేయిలో అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. ప్రచారం కారణంగానే పోలీస్‌లు వారిని ఖైదీ చేసేవారు. లేదా వారి ఇంటిని సోదా చేసేవారు. పోలీస్‌లు ప్రచార కార్యకలాపాల ఆధారం కోసం ఇంటిని సోదా చేసేవారు. కాని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన తన భర్త అల్లాహ్ తాలాపై ఎంతో నమ్మకాన్ని కల్గియుండేవారు. చివరికి అల్లాహ్ తాలా తప్పకుండా సహాయం చేస్తాడని, ఈ సమస్యలను దూరం చేస్తాడని నమ్మేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు మౌలానాను ఖర్తబాలో మస్జిద్ నిర్మాణం కోసం చోటును చూడమని ఆదేశించగా ఈ క్రమంలో వీరు కూడ అన్ని విధాలుగా సహకరించారు. వీరి కుమారుడు ఇలా వ్రాసారు. మస్జిద్ బషారత్ నిర్మాణం పూర్తి అయినా తరువాత సుమారు ప్రతి తన భర్తతో కలిసి బస్ ద్వారా ఖర్తబా నుండి పైదరోబాద్ వరకు వచ్చేవారు. పైగా నిర్మాణ పనులలో పర్యవేక్షణలు, పనుల విధానాలను పరిశీలించేవారు. అన్ని రకాల ఖర్చులకు చెందిన రికార్డును ఏర్పాటుచేసేవారు. పైగా క్రమంగా అకౌంటెంట్‌గా కూడ మస్జిద్ నిర్మాణ పనులలో సేవలందించారు.

వారి కుమారుడు ఫజలే ఇలాహీ ఖమర్ గారు ఇలా తెలిపారు. తల్లిగారు హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి గారి హితబోధనలను ఎల్లప్పుడు తమ ముందుంచు కునేవారు. వారు రజి ఇలా తెలిపారు. నీ ధ్యేటిని ఎల్లప్పుడు దృష్టి యందుంచు కొనుము. నీ భర్తకు సలహాలు ఇవ్వుము. మీరు వెళుచున్న ఆ దేశంలో మీరు మీ భర్తను ప్రచారంలో అలసత్వం ప్రదర్శించకుండా చూడండి. ఎక్కువ ప్రచారం చేయునట్లు చూడండి. మృతి చెందిన తరువాత కలిసి ఉండడానికి చాలా సమయం ఉంటుంది. ఈ ప్రాథమిక అంశాలను దృష్టియందుంచుకొని మీరు జీవితపు ఈ రోజులలో పని చేయుటకు సమయాన్ని అధికముగా వెచ్చించుటకు ప్రయత్నించగలరు. మొత్తానికి వీరు ఆ హితబోధనల అనుసారం జీవిస్తూ వచ్చారు. ఏ పరిస్థితులు ఎదురైనా వీరు ఎల్లప్పుడు అల్లాహ్ ప్రీతిఇ ప్రాధాన్యతనిచ్చేవారు. సహనంతో, ఓర్పుతో పనులు చేసేవారు. ప్రారంభ కాలంలో చాలా కష్టాలను అనుభవించారు. వాటిని కూడ వారు ఎంతో ధైర్యంతో ఎదుర్కొన్నారు. ప్రపంచానికి ధర్మానిఇ ప్రాధాన్యత నిచ్చారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి హితోపదేశాలకు అనుగుణముగా నడుచుకుంటూ యూరప్ వంది దేశాలలో ఇస్లాం ఆదర్శాలను స్థాపించారు. ఆయా దేశాలలో ఒకప్పుడు ఇస్లాం పేరును ఎత్తడానికే నేరంగా భావించేవారు. స్పేయిన్‌లో అహ్మదియ్య ప్రచార కార్యకలాపాలను విస్తరింప జేయుటలో వీరు చాలా ప్రధాన పాత్రను పోషించారు. అల్లాహ్ తాలా వీరిని క్షమించుగాకా! కరుణించుగాకా!, వీరి స్థాయిని పెంచుగాకా!, వీరి సంతానానికి కూడ ఆయా సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించుగాకా!.

మూడవ ప్రస్తావన తాహిరా హనీఫ్ సాహెబా గారిది. వీరు సయ్యద్ జైనులాబిదీన్ వలిఉల్లాహ్ షా గారి కుమార్తె. మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి కుమారుడైన మిర్జా హనీఫ్ అహ్మద్ గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితమే వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. నేను తెల్పినట్లుగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి కోడలు. పైగా నాకు అత్తమా అవుతుంది. వీరు 1936లో ఖాదియాన్‌లో జన్మించారు. వీరి తండ్రిగారు సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా గారు. నేను ముందుగా తెల్పినట్లుగా వీరు బుఖారికి చెందిన అనేక భాగాలకు విశ్లేషణలు వ్రాసారు. చాలా పెద్ద పండితులు. వీరు అరబ్ ప్రాంతంలో కూడ ఉన్నారు. తాహిరా బేగం గారి తల్లిగారి పేరు సయ్యదా సియార సాహెబా. వీరి తల్లిగారు దిమిష్కస్‌కు చెందినవారు. వీరు కూడ అరబ్‌కు చెందినవారు. వీరి కుటుంబంలో వీరి తాతా గారైన హజ్రత్ డాక్టర్ సయ్యద్ అబ్దుసత్తారు గారు రజి గారి ద్వారా వారి కుటుంబంలో అహ్మదియ్యత్ చేరుకున్నది. వీరు 1901లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్‌చేశారు. ఇందుకోసం అల్లాహ్ తాలా వీరి కోసం మరియు వీరి కుటుంబీకుల కోసం కూడ అల్లాహ్ తాలా ఎలా

మార్గదర్శనం చేశాడనగా వారి పిల్లలకు మరియు పెద్దలకు కల ద్వారా మార్గదర్శనం చేసేవాడు. వారి విశ్వాసాలను పటిష్టం చేస్తూ వచ్చాడు. హజ్రత్ డాక్టర్ సయ్యద్ అబ్దు సత్తార్ షా గారు రజి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ద్రాబేహ్ రహ్మాహుల్లాహ్ తాలా గారికి తాతా గారు అవుతారు. (తల్లిగారి తండ్రి) అలా వీరు కూడ వారికి మామ కూతురు అవుతుంది. గౌ॥ తాహిరా గారు 1972 నుండి 1990 వరకు లజ్నా ఇమాఅల్లాహ్ రబ్వాలో సెక్రటరి ఇస్లాహ్ వ ఇర్షాద్‌గా సేవలందించు భాగ్యాన్ని పొందారు. ఆ తరువాత సేరలేవన్‌లో కూడ తమ జీవిత సమర్పిత భర్తతో కలిసి కొన్ని సంవత్సరాల పాటు జీవితాన్ని గడిపారు. అల్లాహ్ తాలా వీరికి ముగ్గురు కుమార్తెలు మరియు ఒక కుమారుడితో అనుగ్రహించాడు.

వీరి కుమార్తె అమతుల్ మోమిన్ గారు ఇలా వ్రాసారు: మేము మా తల్లి గారిని ప్రతిరోజు 5 పూటల నమాజ్‌లే గాకుండా తహజ్జుద్‌ను సల్పడాన్ని మరియు క్రమం తప్పకుండా ఖుర్ఆన్ పారయణం చేయడం, ఉపవాసాలను పాటించడంను చూస్తువచ్చాము. అంతేగాకా ఇష్రాక్ వంటి నమాజ్‌లు కూడ చేసేవారు. కొన్ని కొన్ని సార్లు క్రమం తప్పకుండా ఇలాంటి నమాజ్‌లు సలిపేవారు. వీటి అన్నింటిని వీరు ఎంతో అభిమానంతో, పూర్తి శ్రద్ధతో సలిపేవారు. ప్రార్థనలను కూడ చాలా అభిమానంతో, భక్తితో చేసేవారు. మరల ఇలా తెలిపారు. నాకు చాలా ఆశ్చర్యం కల్గించే అంశమేమనగా, వీటితో పాటు వారు ఇతర ప్రాపంచిక కార్యకలాపాలను కూడ నిర్వహించేవారు. అత్తింటి వారి హక్కులు, పొరుగువారి హక్కులు, మా తండ్రిగారి పనులు పూర్తి చేయడం, మా అందరికి భోజన ఏర్పాట్లు చేయడం, అతిథులకు ఆతిథ్య ఏర్పాట్లు చేయడం వంటివి అన్ని కూడ ఎంతో ఉత్సాహంతో చేసేవారు. జమాఅత్ పట్ల అభిమానం, వారి జీవితంలో ఉన్నటు వంటి ఖలీఫాలతో చాలా స్వచ్ఛతతో అనుబంధాన్ని పెంచుకోవడం, ఖిలాఫత్ పట్ల విధేయతను ప్రదర్శించడం వంటివి వారి ప్రత్యేకతలు. ఎల్లప్పుడు వసియ్యత్ విషయంలో చింతన ఉండేది. వర్తమాన ఖలీఫాలకు లేఖలు వ్రాయండి అని ప్రోత్సహించేవారు. లేఖలు వ్రాసిన తరువాత సంతృప్తిగా ఉన్నదని తెలిపేవారు. నాకు కూడ క్రమం తప్పకుండా లేఖలు వ్రాసేవారు. ప్రతి జుమా ప్రసంగం తరువాత వారి నుండి ఒక లేఖ వచ్చేది. అందులో అనేక రకాల చర్చకూడ ఉండేది. వారికి నచ్చిన కొన్ని విషయాలను ఆలేఖలో వారు తప్పకుండా వ్రాసేవారు. ఎన్నడు కూడ ఎలాంటి అభ్యంతకర విషయాలను ప్రస్తావించేవారు కాదు. ఒకవేళ మేము ఏదైన అభ్యంతకర విషయాలను గూర్చి చర్చించుచున్నచో ఇలాంటి అభ్యంతకర విషయాలలో పడకూడదు అని మాకు సలహాలు ఇచ్చేవారు. అంతేగాక ఇలాంటి వాటిలో ఎల్లప్పుడు నేను నష్టాన్నే చూశాను గాని లాభాన్ని చూడలేదని కూడ వ్రాసేవారు.

నేను తెల్పినట్లుగా వీరికి ఖిలాఫత్ పట్ల అసాధారణమైన చాలా అభిమానం ఉండేది. పేదలకు సహాయం చాలా అధికముగా చేసేవారు. అఖ్తర్ సాహెబ్ అనే వ్యక్తి నాకు ఇలా వ్రాసారు. మా తండ్రిగారు మా తల్లిని మమ్ములను వదిలి వేయగా వీరే మాకు వారి ఇంట్లో చోటునిచ్చారు. తమ పిల్లల వలే మా పట్ల శ్రద్ధను చూపారు. తినడం, త్రాగడం, ధరించడం, చదవడం వంటి వాటిలో ఎన్నడు ఎలాంటి లోటును రానివ్వలేదు.

అల్లాహ్ తాలా వీరిని కూడ మన్నించుగాకా!, కరుణించుగాకా! వీరి పూర్వీకుల పాదాల చెంత వీరికి చోటును ప్రసాదించుగాకా!. వీరి సంతానానికి కూడ వీరి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించు గాకా!.

సమాప్తం.

---

వ అఖీముస్సలాత వలాతకూనూ మినల్ ముష్రికీన్ (అర్‌రూమ్:32)

ఇన్నస్సలాత కానత్ అలల్‌ముఅమినీన కితాబన్ మౌఖూతన్ (అన్ నిసా: 104)

ఖుల్ మా యఅబఉ బికుమ్ రబ్బీ లౌలా దుఆఉకుమ్ (అల్ ఫుర్‌ఖాన్:78)

వ ఖాల రబ్బికుము ద్ఉనీ అస్‌తజిబ్ లకుమ్ (ఘాఫిర్:61)

సారిఉ ఇలా మగ్‌ఫిరతిన్ మ్మిర్రబ్బికుమ్ వ జన్నతిన్ అర్‌జుహాస్సమావాతు వల్‌అర్‌జుఉఇద్దత్ లిల్‌ముత్తఖీన (ఆల్ ఇమ్రాన్:134)

యాఅయ్యుహల్లజీన ఆమనుజ్ కురుల్లాహ్ జిక్రన్ వ్వసబ్బిహూహు బుక్‌రతవ్వ అసీలన్(అల్ అహ్‌జాబ్:42)

(8వ పేజి తరువాత) ఓడిన జాతుల ఖైదీలను బానిసలుగా చేసుకునే ఆచారం ఉండేది. అంతేకాదు నిరు పేదలను, నిస్సహాయ స్త్రీ,పురుషులను అమ్మడం లేదా బానిసలుగా మార్చే నీచ పద్ధతి అమలేలో ఉండేది.

కానీ హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) మొట్ట మొదలు బానిసలనే స్వతంత్రులను చేయటం ప్రారంభించినారు. ప్రవక్త గారి సతీమణి హజ్రత్ ఖదీజా (ర) తన వివాహం తర్వాత బానిసలతో పాటు తన సంపదనంతటిని ప్రవక్త గారికి అప్పగించినప్పుడు బానిసలందరికి స్వేచ్ఛను ప్రసాధించినాడు. ఎందుకంటే స్వతంత్రుడైన వ్యక్తిని కేవలం వారి బీదరికం, నిస్సహాయత వల్ల అమ్మటం లేదా బానిసలుగా మార్చడాన్ని ఇస్లాం అంగీకరించదు. కావున హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఇలా సెలవిచ్చారు:-" ఎవరైతే ఒక స్వతంత్రుడైన మనిషిని అమ్ముతాడో' వాడ్నీ స్వర్గ గాలులు తాకనైనా తాకవు"

(బుఖారీ కితాబుల్ బైఉ)

ఖుర్ఆన్ కరీమ్ సూరహ్ ముహమ్మద్ 5వ ఆయత్‌లో యుద్ధంలో పట్టుబడ్డ ఖైదీలపై దయతో స్వేచ్ఛను ఇవ్వాలి, లేదా పన్ను తీసుకునైనా విడుదల చెయ్యాలని సూచిస్తున్నది. కావున ఈ దైవాజ్ఞపై అమలు చేసిన సంఘటనలతో హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) జీవితం నిండిఉన్నది. ఇక్కడ ఒక్క సంఘటనను మాత్రమే తెల్పుతాను;-

హజ్రత్ ఖదీజా (ర), హజ్రత్ జైద్ బిన్ హారిస్‌ను ఒక బానిసగా హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ముందు నిలబెట్టినప్పుడు, వారు (స) ఆయనకు కేవలం స్వేచ్ఛను కల్పించుటయేగాక, తన దత్తపుత్రుణ్ణి చేసుకుని చాలా ప్రేమానురాగాలను చూపించినందు వల్లనే జైద్‌ను తీసుకువెళ్లేందు కై వారి స్వంత తల్లి,దండ్రులు వెతుక్కుంటూ వచ్చినా' హజ్రత్ జైద్ తన తల్లి,దండ్రుల వెంట వెళ్ళనని, హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) దగ్గరనే ఉంటానన్నారు. ఈ బానిస కుమారుడైన ఉసామాకు ఉన్నత గౌరవాన్నిస్తూ వారు(స) తన జీవిత చరమాంకంలో యుద్ధానికి సిద్ధంచేసిన సైన్యానికి వారిని కమాండర్‌ను చేసినారు.

కావున మనం సమాజ, జాతిలోని బలహీన మరియు వెనుకబడిన వర్గాలతో ఒకే రకంగా ప్రవర్తించినప్పుడే సమాజంలో మానవ విలువలను నెలకొల్పగల్గుతాము.

నేటి నాగరిక ప్రపంచంలోనూ నిస్సహాయ ఉద్యోగులను, పనివారిని హింసిచడాన్ని నిత్యం మనం చూస్తూనే ఉంటాము. కాని మానవ మహోపకారి హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఇలా సెలవిచ్చారు;- బుఖారీ కితాబుల్ అతిక్ యొక్క ఒక హదీసులో ఈ విధంగా కలదు;- "మీ బానిసలు మీ సహోదరులు. కావున ఎవరి దగ్గరైనా బానిసలు ఉంటే.. తాము స్వయంగా తినేదే వారికి తినింపించండి. తాము స్వయంగా వాడే బట్టలనే వారికి ఇవ్వండి. మీరు, మీ బానిసలకు వారి శక్తికి మించిన పనులను చెప్పకండి, అటువంటి పనులు చెప్పినప్పుడు మీరు వారికి సహాయం చేయండి"

కావున హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) యొక్క ఈ ఆచరణను, ఉపదేశాను వారి(స) అనుచరులు తూ:చా, తప్పకుండా పాటించేవారు. హజ్రత్ అబూజర్ (ర) గురించి ఇలా కలదు;- వారు వేసుకున్న బట్టలనే వారి బానిస కూడా వేసుకుని ఉన్నాడు. అంతే కాదు సహాబాలు తమ బానిసలతో పాటు ఏదైనా ప్రయాణం చేస్తూ, ఒక్క జంతువే ఉంటే..యజమాని కొంత సేపు మరియు బానిసను కొంత సేపు ఎక్కించి ప్రయాణం కొనసాగించేవారు.

అదే విధంగా స్త్రీలు కూడా సమాజంలో చాలా బలహీన, నిస్సహాయ వర్గంగా భావిచబడేవారు. అంతే కాదు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) అవతరణ కాలంలో స్త్రీలు మనుషులుగానైనా పరిగణింపబడే వారు కాదు. ఆడపిల్ల జన్మిస్తేనే అరిష్టమని భావించేవారు. ఏ ఇంట్లోనైతే ఆడపిల్ల జన్మిస్తుందో వారు తమ వంశం వారికి మొఖం చూపించేవారు కాదు. మరికొందరు కఠిన హృదయులు ఆడపిల్లలను బ్రతికి ఉండగానే పాతిపెట్టేవారు.

గౌరవ శ్రోతలారా! ఖుర్ఆన్ మరియు హదీసుల్లో తెల్పిన ఈ విషయాలు నేటికి 14వందల సంవత్సరాలకు పూర్వ అనారిక సమాజానికి సంబంధించిన విషయాలు. కాని నేటి ఆధునిక ప్రపంచంలో మానవ సమానత్వం, అన్ని రకాల స్త్రీ,పురుష లింగ బేధాన్ని రూపుమాపినామని ప్రకటించే వారు సైతం అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా గర్భస్థ లింగ నిర్ధారణను చట్ట ప్రకారం నేరంగా ప్రకటించిన హెచ్చరిక బోర్డులు ఆసుపత్రుల్లో మనకు దర్శమిస్తున్నాయి. ఎందుకు? ఎందుకంటే నేడు కూడా కొన్ని వంశాల్లో ఆడపిల్లలు పుట్టడాన్ని అరిష్టంగా భావిస్తున్నారు. ఒక వేళ కడుపులో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే, గర్భస్రావం (అబార్షన్) చేయించే ప్రయత్నం జరుగుతుంది.

కానీ ఆ మానవ మహోపకారి హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఆడపిల్లలకు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 05 - 12 JAN 2023 Issue No. 1-2.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

మంచి విద్యాబుద్ధులు నేర్పమని సూచిస్తూ ఇలా ఉపదేశించినారు;– "ఎవరైతే ఇద్దరు ఆడ పిల్లలకు సరైన శిక్షణనిస్తారో వారు, నేను ప్రళయ దినం నాడు రెండు వ్రేళ్ళవలే కలిసి ఉంటామని తెల్పినాడు" (ముస్లిం)

భార్యతో ఉత్తమంగా ప్రవర్తించమని ఉపదేశిస్తూ ఇలా తెల్పినారు;–"తన భార్యతో మంచిగా ప్రవర్తించిన వాడే మీలో ఉత్తముడు. స్వీయ ఆచరణను చూపుతూ ఇలా తెల్పినారు;–'అనా ఖైరుకుమ్ లిఅహ్‌లిహి' అనగా! భార్యతో ఉన్నతంగా వ్యవహరించుటలో నేను, మీ అందరిలో అత్యుత్తముణ్ణి" (తిర్మజీ) తల్లి యొక్క గౌరవ, మర్యాదల గురించి ఈ విధంగా తెల్పినారు;–

" స్వర్గం మీ తల్లుల పాదాల క్రింద ఉన్నది" (నిసాయి)

మరియు అన్ని రకాలుగా స్త్రీకి ఆస్థిలో వాటాను కల్పించినారు. అంతేగాదు స్త్రీ అనుమతి లేకుండా ఆమె ఆస్థిని ముట్టుకోనే హక్కు పురుషునికి లేదని తెల్పినాడు.

గౌరవ శ్రోతలారా! సమాజంలో పేదవారు, నిస్సహాయులు ఎంత నీచంగా చూడబడుతారంటే కనీసం వారితో మాట్లాడటానికైనా ఎవరు ఇష్టపడరు. వారిని తమ దగ్గర కూర్చోబెట్టుకోవడంగానీ లేదా వారి దగ్గర కూర్చోవడన్నీగాని ఎవరు ఇష్టపడరు. మరియు వారితో పాటు కలిసి నడువటాన్ని కూడా అగౌరవంగా భావిస్తారు.

కానీ ఆ మనవ మహోపకారి ఆచరణే ప్రత్యేకంగా ఉండేది. నిత్యం వారు(స) ఈ విధంగా దుఆ చేసే వారు;– "ఓ నా అల్లాహ్! నన్ను బీద వానిగానే బ్రతనివ్వు, బీదరిక పరిస్థిల్లో వారిలోనే నాకు మరణాన్నిఇవ్వు" (తిర్మజీ)

హ్జ్రత్ అనస్ (ర) ఉల్లేఖనం ప్రకారం;– జహర్ అనే పల్లేటూరి వ్యక్తి ఉండే వారు, వారు రూపు, రేఖల్లో ఏమాత్రం అందంగా ఉండేవాడు కాదు. ఒక సారి వారు వీధిలో వ్యాపారం చేస్తూ చెమటతో పూర్తిగా తడిసిపోయిఉన్నాడు, ప్రవక్త ముహమ్మద్(స), వారి వెనుక నుండి వెళ్ళి వారి భుజాలపై చేతులు వేసినారు. ఇలా చేసేది కేవలం ప్రవక్త ముహమ్మద్(స) గారేనని గ్రహించి ఆ వ్యక్తి సంతోషం, అభిమానంతో వారు తన శరీరంతో ప్రవక్త గారి పవిత్ర శరీరాన్ని రుద్దసాగాడు. ప్రవక్త ముహమ్మద్(స) 'ఈ నా బానిసను ఎవరు కొంటారు' అన్నారు. అతడు అన్నాడు–'ఓ అల్లాహ్ ప్రవక్త! అయితే ఈ వ్యాపారంలో మీరు చాలా నష్టపోతారు–నన్నేవరు కొంటారు? ప్రవక్త ముహమ్మద్(స) అన్నారు;–'లేదు..లేదు అల్లాహ్ దృష్టిలో నీవు నష్టాన్ని కల్గించే వ్యాపారం కావు. ఆయన దగ్గర నీకు చాలా గౌరవం, విలువ ఉన్నాయి." (మస్నద్ అహ్మద్, సంపుటి–3)

నిరుపేదలను, అభాగ్యులను భోజన విందులకు ఆహ్వానించాలని హ్జ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఉపదేశిస్తుండేవారు, మరియు ఇలా తెల్పేవారు;– "ఏ విందుకైతే ధనవంతులను మాత్రమే ఆహ్వానించి, నిరుపేదలను పిలువరో అది చాలా నీచమైన విందు" (బుఖారీ కితాబు అల్ నిఖాహ్)

గౌరవ శ్రోతలారా! మానవత్వం, మానవతావాదం, ఎబఖిఅత్ఎ అంటే ఒక చోట పెట్టి గౌరవించి, విలువనిచ్చే, లేదా పూజించేదు కై మాంసంతో కూడిన శరీరం మాత్రమే కాదు. దాని హృదయ, మేధో ఆలోచనలను మరియు దాని ఆత్మ, నైతిక మరియు ఆధ్యాత్మిక స్థితిగతులనే మానవత్వం అంటారు. ఈ భావాలన్నింటిని గౌరవించి వాటి ఎదుగుదల మరియు వికాసం కొరకు కృషి చేసినప్పుడే వాస్తవంగా మానవత్వానికి విలువనిచ్చినట్టు అవుతుంది. ఈ కోణంలో మన ప్రియ ప్రవక్త హ్జ్రత్ ముహమ్మద్ (స.అ.స) యొక్క పవిత్ర జీవిత చరిత్రను పరిశీలించినప్పుడు వారి అనిర్వచనీయ, ఆశ్చర్యకరమైన మరియు సాటిలేని ఆచరణ మనకు కన్పిస్తుంది. ఒక వ్యక్తి తన స్నేహితులతోనూ, బంధువులతోనూ లేదా ఒకే విశ్వాసం,మతం వారితోనూ న్యాయంగా ప్రవర్తించగలడు కానీ.. ఆ వ్యక్తి పరాయి వారితో ముఖ్యంగా తన శత్రువులతో,వ్యతిరేకులతో ఎలా ప్రవర్తిస్తాడన్నదే ఇక్కడ గమనించవలసిన విషయం.

1) ఒక సారి మదీనాలో ఒక యూదుని భౌతిక కాయాన్ని అంత్యక్రియలకై తీసుకువెళ్ళుతుండగా, ప్రవక్త(స) దాని గౌరవానికై లేచినిలబడ్డారు, ఒక అనుచరుడు "ఓ ప్రవక్త! ఇది ఒక యూదుని భౌతిక కాయం" అన్నారు, ప్రవక్త(స) "వారు మనిషి కాదా? వారిలో ప్రాణం లేదా?" అన్నారు. (బుఖారీ కితాబ్ అల్ జనాయిజ్)

2) హ్జ్రత్ యఅలా బిన్ ముర్రహ్ (ర) ఉల్లేఖనం ప్రకారం;– హ్జ్రత్ ముహమ్మద్ (స.అ.స)తో నేను అనేక ప్రయాణాలు చేసినాను. వాటిలో ప్రవక్త(స) ఏదైన ఒక అనామక భౌతిక కాయాన్ని చూసి, దాన్ని పూడ్చిపెట్టకుండా వదిలేసిన సందర్భమేది లేదు. ఈ భౌతిక కాయం ముస్లిందా లేక అవిశ్వాసిదా? అని కూడా చూసేవాడు కాదు. కావున బదర్ యుద్ధంలో మరణించిన 24 మంది విగ్రహారాధకుల నాయకులను ప్రవక్త(స) స్వయంగా యుద్ధమైదానంలోనే పూడ్చిపెట్టినారు. దీన్నే 'ఖలీబ్ బదర్' అంటారు. (బుఖారీ)

3) నౌఫిల్ బిన్ అబ్దుల్లాహ్ అనే అవిశ్వాసుల నాయకుడు అహ్‌జాబ్ యుద్ధంలో మరణించినప్పుడు, మక్కా అవిశ్వాసులు ఉహద్ యుద్ధంలో అల్లాహ్ ప్రవక్త(స) గారి చిన్నాన్న హ్జ్రత్ హమ్జా(ర) చెవులు, ముక్కు కోసి భౌతిక కాయాన్ని అవమానించినారు. కావున వారి నాయకునితోనూ అలాగే ప్రవర్తించడం జరుగుతుందేమేనని భయపడసాగినారు. వారు 'పది వేల దిర్హమ్‌లు తీసుకుని నౌఫిల్ శవాన్ని తమకు అప్పగించాలని ప్రవక్త(స)కు కబురు పంపినారు' ప్రవక్త(స) "నేను శవానికి పరిహారము తీసుకోను, మీరు మీ శవాన్ని తీసుకెళ్ళండి" అన్నారు. (దలాయిల్ అన్నుబువ్వత్ లిల్‌బెహ్ఖీ, సంపుటి–3)

4) మదీనలో ప్రవక్త(స) ఇంటిలో ఒక యూద బాలుడు పని మనిషిగా ఉండేవాడు, అతను అనారోగ్యానికి గురైనప్పుడు ప్రవక్త(స) స్వయంగా వెళ్ళి పరామర్శించినారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్)

5) హ్జ్రత్ ముహ్మద్(స.అ.స) ఒక (సహబి) అనుచరుడు సమామ బిన్ అసాల్ (ర) యెమన్‌లో ఉండేవారు. వారి దగ్గర నుండే మక్కా వారికి ఆహార ధాన్యాలు వస్తుండేవి. వారు ఇస్లాం స్వీకరించిన తర్వాత, మక్కా వారు ప్రవక్త(స)తో చెడుగా ప్రవర్తించేవారని తెలిసి, ఇక నుండి తాను మక్కావారికి ఏలాంటి ఆహార ధాన్యాలు పంపకూడదని నిర్ణయించుకున్నాడు. అప్పుడు మక్కావారు ఇబ్బందులకు గురైనారు. ఒక సారి సమామ(ర) మక్కా వచ్చి వారితో ఇలా అన్నాడు;– 'మా ప్రియ నాయకుడు ప్రవక్త ముహమ్మద్(స) అనుమతిలేనిదే యెమన్ నుండి మీకు ఒక్క గింజ కూడా రాదు'. అప్పుడు మక్కావారు ప్రవక్త(స) దగ్గరకు వచ్చి ఇలా విన్నవించుకున్నారు;–'మీరు జాలి, దయాగుణం గురించి బోధిస్తారు, మాకు ఆహార ధాన్యాలు ఆగిపోయినాయి. మేము ఆకలితో అలమటిస్తున్నాము, మాపై దయచూపండి' అప్పుడు ప్రవక్త(స), సమామను ఇలా ఆజ్ఞాపిస్తూ, 'ఓ సమామ! వారికి ఆహార ధాన్యాలు ఆపకుము'. కావున ఆ మానవ మహోపకారి దయవల్ల మక్కావారికి మళ్ళీ ఆహార పదార్థాలు రావడం మొదలయ్యింది.

(అల్ సీరతుల్ నబువ్వత్ అల్ ఇబ్నే హష్షామ్)

లాహోర్ నుండి వెలువడే "సత్ ఉపదేశ్" సంచిక యొక్క ఎడిటర్, ది॥–7–జులై–1915 సంచికలో ఇలా వ్రాసినారు;– "ఇస్లాం కత్తి బలంతో వ్యాపించింది అనేవారితో నేను ఏకీభవించలేను... ఎందుకు? ఎందుకంటే...ఇస్లాం స్థాపకునిలో ఆధ్యాత్మిక శక్తి ఉండేది. మానవాళి పట్ల ప్రేమ ఉండేది. వారిలో మానవాళి పట్ల ప్రేమ, కరుణ మరియు సానుభూతి వంటి పవిత్ర లక్షణాలు ఉండేవి. ఉత్తమ ఆలోచనలు వారికి మార్గదర్శనం చేస్తుండేవి"

గౌరవ శ్రోతలారా! ముహమ్మద్ (స.అ.స.)కు మానవాళి పట్లఉన్న గౌరవానికి మచ్చుతునకలు ఇవి. అయితే లోతుగా పరిశీలిస్తే తెలిసేదేమిటంటే... ప్రతి మనిషి శరీరము, ఆత్మ మరియు ప్రాణము తన ప్రాథమిక అవసరాలైన ఆకలిని తీర్చాలనీ, ఎవరైనా తనకు పరిశుభ్రమైన నీటిని అందివ్వాలని మరియు తన శరీరాన్ని కప్పుకునే సామాగ్రిని అందిచాలనీ, ఆకాశం క్రిందనే తనను వదిలేయకూడదనీ కోరుకుంటుంది. కావున నేడు అభివృద్ధి చెందిన ప్రపంచం కూడా ప్రతి మనిషి యొక్క ప్రాథమిక అవసరాలైన కూడు,గూడు,గుడ్డ ఏర్పాటే అత్యున్నత మానవ సేవ అని భావిస్తున్నది. కానీ ఇలా నినాదిస్తున్న బాగా అభివృద్ధి చెందిన దేశాలు కూడా నేటికి ఈ ప్రణాళికలో వంద శాతం విజయం సాధించలేక పోయాయని మనం వింటూ, చూస్తునే ఉన్నాము. అంతే గాదు ఈ విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలను చూస్తే మనిషి సిగ్గుతో (తల దించుకోవలసి వస్తుంది). (ఇస్మాయిల్ సాహెబ్ కాట్రపల్లి).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz